

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 244 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 11 జనవరి 2026 | వెల : 4/-

# హైవే.. రద్దీ

## కిటకిటలాడుతున్న బస్టాండ్లు



- హైదరాబాద్-విజయవాడ హైవేపై సంక్రాంతి వాహనాల రద్దీ
- ట్రాఫిక్ తప్పాలంటే ఈ దారుల్లో వెళ్లండి
- సంక్రాంతి సందర్భంగా నేషనల్ హైవేలపై భారీగా పెరిగిన వాహనాల రద్దీ
- ఈ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులకు కీలక సూచనలు చేసిన పోలీసులు





## బయటపడ్డ ఉగ్ర బంధం

- పాక్‌లో ఒకే వేదికపై హమాస్, లష్కరే తోయిబా అగ్రనేతలు...
- పాక్‌లో లష్కరే తోయిబా నేతలతో వేదిక పంచుకున్న హమాస్ కమాండర్
- హమాస్‌కు కొత్త కార్యక్షేత్రంగా మారుతున్న పాకిస్థాన్
- గాజా సహాయం పేరుతో ఉగ్ర కార్యకలాపాలకు భారీగా నిధుల సేకరణ
- నిఘా సంస్థల కళ్లుగప్పేందుకు డిజిటల్ వాలెట్ల వినియోగం

## పురపాలక ఎన్నికలపై ప్రధాన పార్టీల ఫోకస్



- భిన్న ఫలితాలతో మరింత అప్రమత్తం
- పార్టీల నాయకులు పుర బరిలో సమర్థులను నిలిపేందుకు సమాయత్తం
- పురపాలక ఎన్నికల్లో 75 రకాల గుర్తులు
- అభ్యర్థులు చెల్లించాల్సిన 'డిపాజిట్'లు ఎంతంటే?
- రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు
- ఈ నెల 12న తుది జాబితా ప్రకటించనున్న ఎస్ఈసీ
- పురపాలక ఎన్నికల్లో 75 రకాల గుర్తులు ఉంటాయని ప్రకటించిన అధికారులు

హైదరాబాద్

రాష్ట్రంలో ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. మరోవైపు నగర, పురపాలికల్లో ఎన్నికల ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను ప్రకటించనుంది. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బంది శిక్షణకు సంబంధించి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఎన్నికల సంఘం గుర్తులను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం 75 రకాల గుర్తులున్నాయి. అభ్యర్థుల డిపాజిట్‌లను కూడా ఖరారు చేశారు. పురపాలికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,250, ఇతరులు రూ.2,500, కార్పొరేషన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ.2,500, ఇతరులకు రూ.5 వేలుగా అధికారులు నిర్ణయించారు. మున్సిపల్ - మిగతా3లో



## తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

- 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నాను
- ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం
- మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది
- విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను FRBM పరిమితుల నుంచి మినహాయించాలి

హైదరాబాద్

తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో - మిగతా3లో



## చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి

- మన పూర్వీకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు
- ఎన్నో పరీక్షలు, కష్టనష్టాలను ఎదుర్కొన్నారు
- ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణం
- అజిత్ డోభాల్ కీలక వ్యాఖ్యలు

## చైనా, పాక్‌కు చెక్



- కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయనున్న ఇండియన్ నేవీ..
- కొత్తగా ఏర్పాటు కానున్న నేవీ బేస్..
- ఇప్పటికే అక్కడ ఉన్న డాక్ కాంప్లెక్స్‌కు ఉపయోగపడుతుంది
- ఆధునిక గన్స్, ఆయుధాలు ఉంచేందుకు అవకాశం ఉంది

## భూ భారతి పేరుతో ఏజెంట్ల దందా...

- స్లాట్ బుకింగ్ ఏజెంట్ల అక్రమ దందా
- అమాయకులే లక్ష్యంగా అడ్డగోలు దోపిడీ
- తప్పిదాలుంటే తహసీల్దార్ల పేర్లతో వసూళ్లు
- పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా రేట్లు
- భూ భారతి అక్రమాలకు అధికారుల అండ?




హైదరాబాద్

గతంలో ధరణి.. ప్రస్తుతం భూ భారతి.. పేరు ఏదైతేనేం వారి వసూళ్లకు అంతు ఉండదు. తాము చేసిందే స్లాటు, చెప్పిందే రేటు అన్నట్లుగా వైఖరి ఉంటుంది. డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్ బుకింగ్ ఏజెంట్లు, మీ సేవా కేంద్రాలు. చేసే పని ఒకటే అయినా వసూళ్లలో మాత్రం ఎవరి తీరు వారిదే. భూముల క్రయ విక్రయాల్లో వారిదే కీలకం. అధికారులకు, క్రయవిక్రయదారులకు వారధిగా ఉంటూ అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూ భారతి పోర్టల్ ద్వారా ఆక్రమాలకు పాల్పడ్డ వైనం జిల్లాలో వెలుగుచూడగా స్లాట్ బుకింగ్ కేంద్రాలు, మీసేవా కేంద్రాల్లో వసూళ్లు, వాటి పని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నా యి. భూముల క్రయ విక్రయాలకు వచ్చే అమాయకులు, అవసరార్థులే లక్ష్యంగా కొందరు డాక్యుమెంట్ రైటర్లు, - మిగతా3లో

## మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు

- రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిది?
- శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా?
- రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు
- 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలి.
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్

తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. - మిగతా3లో



# బయటపడ్డ ఉగ్ర బంధం

పాకిస్థాన్ మరోసారి ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారుతోందన్న వాదనలకు బలం చేకూరుస్తూ ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్‌కు చెందిన సీనియర్ కమాండర్ ఒకరు, పాకిస్థాన్‌లో నిషేధిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబా (రామ) నేతలతో కలిసి ఒకే వేదికను పంచుకున్నారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఈ బహిరంగ సభకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఈ వీడియోలలో కనిపించిన వ్యక్తిని హమాస్ సీనియర్ కమాండర్ నాజీ జహీర్‌గా గుర్తించారు. లష్కరే తోయిబాకు రాజకీయ ముసుగుగా భావించే పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఘటనపై ఉగ్రవాద నిరోధక నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హమాస్, లష్కరే తోయిబా నేతలు కలిసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడం ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు పెను ముప్పుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై పాకిస్థాన్ ప్రభుత్వం గానీ, సైన్యం గానీ



ఇంతవరకు స్పందించలేదు. ఇటీవల కాలంలో హమాస్ పాకిస్థాన్‌లో తన ఉనికిని పెంచుకుంటోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాది కూడా నాజీ జహీర్.. జైషే మహ్మద్ (జీవవీ), లష్కరే తోయిబా వంటి ఉగ్రసంస్థల కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు.

**గాజా పేరుతో నిధుల సేకరణ**

మరోవైపు, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని అడ్డం పెట్టుకుని పాకిస్థాన్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రసంస్థలు భారీగా నిధులు సేకరిస్తున్నాయని ఏథెన్స్‌కు చెందిన 'జియోపొలిటికో' అనే సంస్థ తన నివేదికలో వెల్లడించింది. గాజాకు మానవతా సహాయం అనే పేరుతో ఈ నిధుల సేకరణ జరుగుతోందని, వీటిని భారత్‌పై ఉగ్ర కార్యకలాపాలకు వినియోగించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అంతర్జాతీయ ఆర్థిక పర్యవేక్షక సంస్థ ఖీూఖీ నిఘానుంచి తప్పించుకునేందుకు ఈ ఉగ్రసంస్థలు తమ పంథా మార్చుకున్నాయి. బ్యాంకు ఖాతాలకు బదులుగా నేరుగా డిజిటల్ వాలెట్లలోకి నిధులు సేకరిస్తున్నాయి. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుమారుడు హమ్మద్ అజార్, సోదరుడు తల్హా అల్-సైఫ్ ఈ నిధుల సేకరణ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. ఈ పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి

**న్యూఢిల్లీ:** దేశ చరిత్రలో గతంలో ఎన్నో దాడులు, అణిచివేతలు జరిగాయని, వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ప్రతీకారం మంచిదే అయినా దానిని ప్రేరణ శక్తిగా మలుచుకోవాలని సూచించారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక పాటవం, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాలని అన్నారు. మన పూర్వీకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, ఎన్నో పరీక్షలు, కష్టనష్టాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, ధీరత్వం పుణికిపుచ్చుకోవాలన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు.

'మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్



తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన ఫైర్ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# స్వదేశీ వస్తువులను, మాతృభాషను ప్రజలు ప్రోత్సహించాలి

స్వదేశీ వస్తువులకు, మాతృభాషకు ఉన్న ఔనత్యాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ మరోసారి నొక్కిచెప్పారు. ప్రజలు స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని, అలాగే ఇంట్లో మాతృభాషలోనే మాట్లాడాలని కోరారు. మనం ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే, ఆత్మనిర్భర్ ఏకైక మార్గమని అన్నారు. అయితే దాన్ని విజయవంతం చేయాడానికి ఏకైక మార్గం స్వదేశీ తెలిపారు. 2047 నాటికి భారత్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని, స్వదేశీ వస్తువులను తయారు చేయడానికి వ్యాపారులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం రాజస్థాన్ జోధ్‌పుర్‌లో జరిగిన మహేశ్వరి గ్లోబల్ కన్వెన్షన్‌లో ఆయన ప్రసంగించారు.

"మనం అన్ని రకాల భాషలను నేర్చుకోవాలి, ఇది పురోగతికి అవసరం. కానీ మనం మన మాతృభాషను మర్చిపోకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలి. భారత సంస్కృతి, చరిత్ర గురించి వారికి తెలియజేయాలి. మాతృభాషతో పాటు అన్ని భాషలను నేర్చుకోవాలి. మహేశ్వరి సమాజానికి చెందిన దాతల జాబితా చాలా పెద్దది. దేశానికి అవసరమైనప్పుడల్లా దోహదపడిన సమాజం. వారు ఉద్యోగ అన్వేషకులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు. స్వాతంత్ర్యం తర్వాత రామాలయ ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసిన మొదటి ఇద్దరు సోదరులు మహేశ్వరులు అనే వాస్తవం నుంచి సాంస్కృతిక పునరుజ్జీవనానికి వారి సహకారం ప్రాముఖ్యతను అంచనా వేయవచ్చు."

ఈ సందర్భంగా అమిత్ షా ఒక స్టాంపును కూడా విడుదల చేశారు. అందరం ఐక్యతతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ రాష్ట్ర పురోగతికి సమాజం చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. భారత్ పెద్ద ఎత్తున జరిగే సామాజిక వర్గాల సమావేశాలు దేశాన్ని విడదీయవని, పైగా అవి దేశాన్ని మరింత బలోపేతం చేస్తాయని కేంద్ర



హోంమంత్రి అమిత్ షా అన్నారు. అన్ని వర్గాలు స్వయం సమృద్ధి సాధించినప్పుడే దేశ స్వావలంబన సాధ్యమన్నారు. "కొందరు తమకు తామే ప్రగతిశీలవాదులమని చెప్పుకునేవారు, 'మహేశ్వరి ఎక్స్‌పో' లాంటి పెద్ద ఎత్తున జరిగే సామాజిక సమావేశాలను విమర్శిస్తుంటారు. వ్యక్తిగతంగా నేను కూడా అలాంటి విమర్శలను చాలా ఎదుర్కొన్నాను. కానీ నా నమ్మకం ఏమిటంటే, ఇలాంటి సామాజిక నిర్మాణాలు భారత్‌ను మరింత బలపరుస్తాయే కానీ, ఏనాడూ విడదీయవు. ప్రతి సామాజిక వర్గం తమలోని అణగారిన వర్గాల సంక్షేమం, భద్రత పట్ల బాధ్యత తీసుకుంటే, దేశం మొత్తానికి మేలు జరుగుతుంది."

దేశానికి స్వతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ఉత్సవాలు జరుపుకున్నాం. ఈ ఉత్సవాల వెనుక 4 ప్రధాన లక్ష్యాలు ఉన్నాయని అమిత్ షా పేర్కొన్నారు. అవి: ఒకటి 1857 నుంచి 1947 వరకు జరిగిన స్వాతంత్ర్య సంగ్రామం గురించి యువతకు తెలియజేయడం. రెండోది గత 75 ఏళ్లలో దేశం సాధించిన అద్భుత విజయాలను వివరించడం, మూడోది 140 కోట్ల భారతీయుల్లో జాతీయ భావాన్ని, భారతీయతను బలోపేతం చేయడం. నాలుగోది 2047 ఆగస్టు 15 నాటికి, భారత స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి ప్రపంచంలోని అన్ని రంగాల్లో భారత్ అగ్రస్థానంలో నిలవాలనే ప్రధాని మోదీ సంకల్పాన్ని నెరవేర్చడం. ఇక చివరిగా సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలి. అప్పుడే 2047 నాటికి భారత్ ప్రతి రంగంలోనూ, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మారుతుందని అమిత్ షా పేర్కొన్నారు.

# చైనా, పాక్‌కు చెక్



మరో నేవీ బేస్ (నౌకాదళ స్థావరం) ఏర్పాటు చేసేందుకు భారత నౌకాదళం సిద్ధమైంది. పొరుగునే ఉండి, ప్రమాదకరం గా మారుతున్న చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ కు చెక్ పెట్టే ఉద్దేశంతో కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పశ్చిమ బెంగాల్ తీరం, బంగాళాఖాతంలోని, హల్దియాలో కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయాలని ఇండియన్ నేవీ భావిస్తోంది. ఇక్కడ స్వల్ప స్థాయి యుద్ధ నౌకల్ని మోహరించ నుంది. దీని ద్వారా భారత తీర రక్షణ దళం మరింత బలపడనుంది. కొత్తగా ఏర్పాటు కానున్న నేవీ బేస్.. ఇప్పటికే అక్కడ ఉన్న డాక్ కాంప్లెక్స్ కు ఉపయోగపడుతుంది. అది కూడా తక్కువ స్థాయి నిర్మాణాలు, నౌకల ద్వారా త్వరగా సేవలందించేందుకు వీలవుతుంది. ఇక్కడ ఫాస్ట్ ఇంటర్ సెప్టార్ క్రాఫ్ట్స్, 300 టన్నుల న్యూ వాటర్ జెట్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్స్ వంటివి నిలిపేందుకు వీలుంటుంది. 40-50 నాట్ల వేగంతో వచ్చే నౌకల్ని కూడా నిలిపి ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తారు. అలాగే, ఆధునిక గన్స్, ఆయుధాలు ఉంచేందుకు అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో హిందూ మహా సముద్రం, బంగాళాఖాతంలో చైనా నేవీ దూకుడు చర్యలకు దిగుతోంది. అలాగే బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాట్లు కూడా జరుగుతున్నాయి. దీంతో సముద్ర జలాల్లో ట్రాఫిక్ పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త బేస్ భారత నౌకదళానికి అదనపు బలంగా మారుతుంది. ఇక్కడ వంద మంది వరకు నేవీ ఆఫీసర్లు, నావికా సిబ్బంది పని చేస్తారు. ఇది కోల్ కతాకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## హైవే.. రద్దీ

విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. అయితే సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు 1 గంటలో చేరుకోవచ్చు. కానీ గత ఏడాది సంక్రాంతి సమయంలో భోగి ముందు రోజు 3-4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. ఇవాళ్టి నుంచే సెలువులు ప్రారంభమవుతుండటంతో ఈ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరం నుంచి తమ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు దానికి ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**ఈ మార్గాల్లో వెళ్తే సులువుగా :**

హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి, అద్దంకి నేషనల్ హైవేపై నుంచి వెళ్తుంటారు. ఒకవేళ వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. ఈ నార్కట్‌పల్లి మీదుగా వెళ్లడం వల్ల పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా, హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. అలాగే ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలనుకునే వారు బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది.

హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లే వారు ఓఆర్ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ వైపు నుంచి కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే.

చౌటుప్పల్‌లో ప్రతి ఆదివారం సంత జరుగుతుంది. ఆరోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పండగ వేళ ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ద్వారా ప్రయాణం సాఫీగా సాగుతుంది.

శుక్రవారం సాయంత్రమే మొదలైన రద్దీ : శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. ఈ రోజు నుంచి విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో సంక్రాంతి సంబురాలను సొంత ఊళ్లోలకు జరుపుకునేందుకు పల్లెకు పయనమయ్యారు. ఈ నేపథ్యంలో వాహనాలకు అంతరాయం కలగకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు.

కిటకిటలాడుతున్న బస్టాండ్లు : హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నుంచి ఎంజీబీఎస్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్ బస్టాండ్లు రద్దీతో కిటకిటలాడుతున్నాయి. సొంతూళ్లకు వెళ్తున్న వారితో బస్సులు నిండిపోయాయి. రద్దీకి అనుగుణంగా టీజీఎస్ ఆర్టీసీ అదనపు బస్సులు నడుపుతున్నా సరిపోవడం లేదు. ఇలా ఒక్కసారిగా రద్దీ పెరగడంతో ప్రయాణికులకు సరిపడా బస్సులు లేక ప్రైవేట్ వెహికల్స్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. వారు ఇదే అదునుగా టికెట్ ధరలను డబుల్ చేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఏదో ఒకరోజు 'హిజాబ్' ధరించిన మహిళే ప్రధాని అవుతుంది



"ఏదో ఒక రోజు హిజాబ్ ధరించిన మహిళ కచ్చితంగా భారతదేశానికి ప్రధానమంత్రి అవుతుంది. ఇది నా కల" అని ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసం గించారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని, సమ్మిళితత్వాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ఎవరినైనా అత్యున్నత పదవిలో కూర్చోబెడు తుందని, మతంతో సంబంధం లేకుండా ఎవరైనా ప్రధాని కావచ్చని ఆయన ఉద్ఘాటించా రు. అయితే ఒవైసీ వ్యాఖ్యలపై బీజేపీ, శివసేన నేతలు తీవ్రస్థాయిలో ంండిపడ్డారు.

**పాకిస్థాన్‌తో పోలిక**

ఒవైసీ తన ప్రసంగంలో పొరుగు దేశం పాకిస్థాన్ రాజ్యాంగంతో భారత రాజ్యాంగాన్ని పోల్చి మాట్లాడారు. "పాకిస్థాన్ రాజ్యాంగం ప్రకారం, కేవలం ఒక మతానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ దేశానికి ప్రధాని కాగలరు. కానీ అంబేద్కర్ రాసిన మన రాజ్యాంగం అలా కాదు. భారతదేశంలో ఏ పౌరుడైనా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మేయర్ కావచ్చు. అందుకే ఏదో ఒక రోజు హిజాబ్ కట్టుకున్న మా ఆడబిడ్డ ఈ దేశానికి ప్రధాని అవుతుందని నేను నమ్ముతున్నాను" అని ఒవైసీ అన్నారు.

**ప్రేమ గెలుస్తుంది**

ముస్లింలపై జరుగుతున్న విద్వేష ప్రచారంపైనా ఒవైసీ స్పందించారు. "ముస్లింలపై మీరు చిమ్ముతున్న విషం ఎక్కువ కాలం సాగదు. విద్వేషాన్ని వ్యాప్తి చేసే వారి అంతం త్వరలోనే చూస్తాం. ఏదో ఒక రోజు ప్రేమ సాధారణమవుతుంది. అప్పుడు ప్రజలకు అర్థమవుతుంది, తమ మెదళ్లను ఎలా విషపూరితం చేశారో వారు గ్రహిస్తారు" అని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్‌పైనా ఫైర్**

ఇదే సభలో మాజీ కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం, కాంగ్రెస్ పార్టీపై కూడా ఒవైసీ విరుచుకుపడ్డారు. ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ రాకపోవడానికి కాంగ్రెస్ తెచ్చిన చట్టాలే కారణమని ఆరోపించారు. "కాంగ్రెస్ హయాంలోనే యుఏపీఏ చట్టాన్ని కఠినతరం చేశారు. ఉగ్రవాదం నిర్వచనాన్ని మార్చింది మీరే. ఆనాడు నేను చెప్పాను, ఈ చట్టం దుర్వినియోగం అవుతుందని హెచ్చరించాను. ఈరోజు అదే చట్టం వల్ల ఇద్దరు యువకులు ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్నారు. వారికి బెయిల్ రావడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ కాంగ్రెస్ నాయకుడైనా ఐదేళ్లు జైల్లో ఉన్నారా?" అని ప్రశ్నించారు.

**హిమంత కౌంటర్**

ఒవైసీ వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ తనదైన శైలిలో స్పందించారు."రాజ్యాంగపరంగా ఎవరికీ అడ్డంకి లేదు. ఎవరైనా ప్రధానమంత్రి కావచ్చు. కానీ ఒక విషయం గుర్తుంచుకోవాలి. భారతదేశం హిందూ నాగరికత కలిగిన దేశం. మేము ఎప్పుడూ ఒకటే నమ్ముతాం. భారత ప్రధానమంత్రి ఎప్పుడూ ఒక హిందువే అయి ఉంటారు. దీనిపై మాకు పూర్తి విశ్వాసం ఉంది" అని హిమంత బిశ్వ శర్మ తేల్చిచెప్పారు.

**మీ పార్టీ అధ్యక్షురాలిని చేయగలరా? - బీజేపీ**

ఒవైసీ వ్యాఖ్యలకు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా గట్టి కౌంటర్ ఇచ్చారు. "రాజ్యాంగం ఎవరినీ అడ్డుకోదు. హిజాబ్ ధరించిన వారు కూడా ప్రధాని కావొచ్చు. కానీ మియాన్ ఒవైసీ, మీకు నేను ఒక సవాల్ విసురుతున్నా. ముందుగా ఒక 'పస్మాండా' ముస్లిం మహిళను లేదా హిజాబ్ ధరించిన మహిళను మీ పార్టీ అధ్యక్షురాలిగా చేయండి. దేశం గురించి తర్వాత మాట్లాడుదురు గాని, ముందు మీ పార్టీలో ఆ పని చేసి చూపించండి" అని 'ఎక్స్' వేదికగా ఎద్దేవా చేశారు.

**పీఎం పోస్ట్ ఖాళీ లేదు - శివసేన**

శివసేన అధికార ప్రతినిధి షైనా ఎన్‌సీ కూడా ఒవైసీకి చురకలు అంటించారు. "ప్రస్తుతానికి ప్రధానమంత్రి కుర్చీ ఖాళీగా లేదు. నరేంద్ర మోదీ ప్రజాదరణ ఏంటో అందరికీ తెలుసు. ముందు మీ ఎంపీలను గెలిపించుకోండి. ఆ తర్వాత ప్రధాని పదవి గురించి కలలు కనండి. భవిష్యత్తులో మహిళా ప్రధానిని మేము కూడా కోరుకుంటాం. కానీ అది కులం, మతం, వస్త్రధారణ ఆధారంగా కాదు, కేవలం ప్రతిభ ఆధారంగా ఉండాలి" అని ఆమె స్పష్టం చేశారు.

# భూ భారతి పేరుతో ఏజెంట్ల దందా..

-**మొదటిపేజీ తరువాయి**

స్లాట్ బుకింగ్ ఏజెంట్లు అక్రమ దందాకు తెరలేపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూముల క్రయవిక్రయాలు జరగాలంటే మొదటగా తమకు అనుకూలమైన తేదీలో స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ స్లాట్‌లను సొంతంగానూ చేసుకునే అవకాశం ఉంటుంది. కానీ, చాలా మందికి అవగాహన లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లను, మీసేవా కేంద్రాలను ఆశ్రయిస్తుంటారు. వీరు స్లాట్ బుక్ చేసి డాక్యుమెంట్ ఫైల్ తయారు చేసి తహసీల్దార్ వద్దకు పంపిస్తారు. తహసీల్దార్ దీనిని పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. కాగా, ఈ పనికి మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రూ.200 చొప్పున తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని చోట్ల మీసేవా కేంద్రాల్లో జీఎస్టీ, ఇతర ట్యాక్స్‌ల పేరుతో రూ.300 వరకు తీసుకుంటుండగా ప్రైవేటుగా పెట్టుకున్న స్లాట్ బుకింగ్ కేంద్రాల నిర్వాహకులు మాత్రం రూ.1000 నుంచి రూ. 1500 పైనే తీసుకుంటున్నారన్న ప్రచారం ఉంది.

**రశీదుల ఎడిటింగ్‌తోనూ మోసాలు..**

జిల్లాలో కొన్ని చోట్ల స్లాట్ బుకింగ్ ఏజెంటు చలాన్ రశీదులను ఎడిట్ చేసి ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీకి సంబంధించిన ప్రింట్ అవుట్ తీసిన తర్వాత ఉదాహరణకు దానిపై రూ.10వేలు ఉంటే దానిని స్కాన్ చేసి రూ.20వేలుగా మార్చి తిరిగి ప్రింట్ తీసి ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీల ఛార్జీలపై పూర్తిగా అవగాహన లేని వారి విషయంలో ఈ విధంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. దీనితో పాటు ఆధార్ కార్డులో తప్పిదాలున్నాయని, వాటిని సరిచేయాలంటే ఎక్కువ డబ్బులు కావాలంటూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో కొన్ని చోట్ల తహసీల్దార్ల పేర్లు చెప్పి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి స్లాట్ బుక్ అయితే ఆ రోజుకు రిజిస్ట్రేషన్ జరగాల్సిందే. లేనిపక్షంలో స్లాట్ రద్దవుతుంది. స్లాట్ రద్దు అయితే ఒకసారి చెల్లించిన రిజిస్ట్రేషన్ చార్జీలు తిరిగి రావు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు క్రయ విక్రయదారులను భయపెట్టి మరీ అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ ఆగుతుందన్న భయంతో అడిగినంత ఇస్తున్నారన్న ప్రచారం ఉంది. ఒక్కో డాక్యుమెంట్ బయటకు రావాలంటే కొందరు ఏకంగా రూ.3000 వరకు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**అధికారుల అండతోనే దందా?**

జిల్లాలో ఆయా మండలాల తహసీల్దార్లు, అధికారుల అండతోనే స్లాట్ బుకింగ్ ఏజెంట్ల దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్లాట్ బుకింగ్ ఏజెంట్ల ద్వారా వెళ్తేనే రిజిస్ట్రేషన్ సాఫీగా జరుగుతుందన్న ప్రచారం ఉంది. పాసు పుస్తకాల్లో తప్పిదాలు, సరైన పత్రాలు లేకపోవడం వంటి కారణాలను చూపుతూ చేసిన వసూళ్లలో అధికారులకు సైతం వాటాలు పోతున్నాయన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మీసేవా కేంద్రాల్లో అదనపు వసూళ్లపై అధికారుల పర్యవేక్షణ ఉండగా ప్రైవేటు స్లాట్ బుకింగ్ ఏజెంట్లపై పూర్తిగా లేదు. వీరిపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో వీరు ఆడిందే ఆటగా సాగిందన్న చర్చ జరుగుతోంది. జిల్లాలో భూ భారతి పోర్టల్ ద్వారా జరిగిన స్కామ్ బయటపడడంతో స్లాట్ బుకింగ్ కేంద్రాల్లో అధిక వసూళ్లపై కూడా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. కాగా.. స్లాట్ బుకింగ్ కేంద్రాల్లో అధిక వసూళ్ల వ్యవహారంపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను వివరణ కోరగా.. అధిక వసూళ్లు చేసినట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

-**మొదటిపేజీ తరువాయి**

పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

**బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ముఖ్యమైన అంశాలు:**

తెలంగాణ ప్రభుత్వం తరపున, నా తరపున.. రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నేను నమ్ముతున్నాను.

2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నాను.

ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం.

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది.

రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.

రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము.

విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఖీ=దీవీ పరిమితుల నుంచి మినహాయించాలి.

తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు.

అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము.

కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము.

ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది.

దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి.

తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము.

హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి.

విద్య: హైదరాబాద్‌లో ××వీ ఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి.

**విమానాశ్రయాలు:** పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.

**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం :** దీనిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి.

**ఇతర నిధులు:** మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలి.

సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఆ ఐదుగురు ఎవరు...

**హైదరాబాద్ :** తెలంగాణ క్యాబినెట్లో..ఇప్పుడు ఒకటే చర్చ. అమాత్యులపై ఆరోపణలు..వివాదాలతో..ఎవరి సీటుకు ఎసరు వస్తుందనేది హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటిదాకా ఖాళీగా ఉన్న రెండు బెర్తులపైనే ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యేలకు..ఇప్పుడు ఖాళీ కాబోయే బెర్తులూ కూడా ఊరిస్తున్నాయట. దక్షిణ తెలంగాణకు చెందిన సీనియర్ మంత్రి ఓ మహిళా అధికారితో నడిపిన..నడుపుతున్న వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ చూసినా ఆ మంత్రెవరు..? ఆ అధికారెవరన్న చర్చే. ఆయన తెరచాటు వ్యవహారాలు..సర్కార్‌కు బ్యాడ్ నేమ్ తెచ్చిపెడుతున్నాయట. సదరు మంత్రి కారణంగా ఇద్దరు మహిళా అధికారుల బదిలీలు కూడా జరిగాయటపార్టీలో అందరికన్నా తానే సీనియర్ అని చెప్పుకునే ఆ సదరు అమాత్యుల వారికి సంబంధించిన పూర్తి డేటా..ఇంటలిజెన్స్ రిపోర్టు ఢిల్లీకి కూడా చేరిపోయిందట. దీంతో గత అసెంబ్లీ సమావేశాల్లో ఒంటికాలిపై లేచిన ఆ అమాత్యుడు..ఈ సెషన్‌లో పూర్తిగా సైలెంట్ అయిపోయారట. ఈ నేపథ్యంలోనే ఆయన కుర్చీకి ఎసరు తప్పదనే ప్రచారం జరుగుతోంది.ఇక దక్షిణ తెలంగాణకే చెందిన మరో సీనియర్ మంత్రిది ఇదే పరిస్థితి అంటున్నారు. ఎన్నికల ముందే హస్తం గూటికి చేరి..ఇప్పుడు అమాత్యులుగా ఉన్న ఆ మంత్రిగారికి కూడా ఉద్వాసన తప్పదంటున్నారు. ఆర్టీఐ ద్వారా తన శాఖలోని అధికారుల దందాలను ఆ మంత్రే బయట పెట్టడమే కారణమనే టాక్ నడుస్తోంది. వీరిద్దరూ తెలంగాణ ఉద్యమానికి తామే బ్రాండ్ అంబాసిడర్లం అని కూడా చెప్పుకునే నేతలే కావడం మరో విశేషం.ఇక మరో ఉత్తర తెలంగాణ మంత్రిది ఇంకో కథ. హైదరాబాద్‌లో అంతా తానై చక్రం తిప్పుతున్న సదరు మంత్రి చేష్టలు..సర్కార్‌కు హెడెక్‌గా మారాయట. మహిళా అధికారులు, నేతలతో జోక్‌లు..వింత పలుకులతో ఆయన తీరు చర్చనీయాంశంగా మారిందంటున్నారు. సదరు మంత్రి తీరుపై ఇప్పటికే కొందరు అధికారులు.. సీఎంవో దృష్టికి తీసుకెళ్లారట. ఇది చాలదన్నట్లు.. ఇటీవల ఒకరిద్దరు మహిళా జర్నలిస్ట్‌లతో కూడా ఆయన సన్నిహితంగా ఉంటూ..వాట్సప్ కాల్స్..ఇన్‌స్టాలో మెస్సేజ్‌లు పెడుతూ టీనేజర్‌గా మారిపోయారన్న గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ వ్యవహారంతో సదరు అమాత్యులవారికి ఉద్వాసన తప్పదన్న గుసగుసలు సెక్రటేరియట్లో రచ్చ రంబోలా చేస్తున్నాయి. ఇంకో సీనియర్ మంత్రిపై కూడా?చిలిపి చేష్టలు, కరప్షన్ అలిగేషన్స్‌తో గందరగోళం నెలకొందట. సమైఖ్య రాష్ట్రంలోనే..సీనియర్ మోస్ట్ నేతగా ఉన్న ఆయనకు ఓ టైప్ ఆఫ్ డ్యాషింగ్ లీడర్‌గా పేరుంది. ఈ సదరు మంత్రితో సూటిగా మాట్లాడాలంటే..అధికారులే కాదు..తోటి లీడర్స్ కూడా జంకుతుంటారు. తన అనుకున్న వారిపై ట్రాన్స్‌ఫర్స్ గాలి సోకకుండా.. ప్రొటెక్టర్‌గా ఉంటుంటడం వెనుక ఏవో మతలబులున్నాయనే టాక్ నడుస్తోంది. అవినీతి ఆరోపణలు పెరిగిపోవడంతో ఆయనపై కూడా రిపోర్టులు రెడీ అయ్యాయని తెలుస్తోంది.ఉత్తర తెంగాణకు చెందిన మరో సీనియర్ మహిళా మంత్రి పదవి కూడా..క్యాబినెట్ విస్తరణలో గల్లంతు అవడం పక్కా అంటున్నారు. సర్కార్ ఏర్పడిన కొత్తలో ఈ సీనియర్ మంత్రి నోటి మాటతో రేవంత్ సర్కార్‌కు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడగా..తన ఇంటి మనిషి అవినీతి వ్యవహారాన్ని వెనుకేసుకుని రావడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అది ఇప్పటికీ విపక్షాలకు అస్త్రంగా ఉంటూనే వస్తోంది. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఆ మహిళా మంత్రిని క్యాబినెట్ నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో సదరు మహిళా మంత్రికి విస్తరణ మాట వింటే చాలు కంటి మీద కునుకు రావడం లేదట.ఐదుగురు మంత్రులకు ఉద్వాసన పలికితే..అప్పుడు కేబినెట్ లో ఖాళీ బెర్తుల సంఖ్య ఆరుకు చేరనుంది. అటు అజారుద్దీన్ స్థానం కూడా ఊగిసలాటలోనే ఉండటంతో కేబినెట్ లో బెర్తుల కోసం దాదాపు డజన్ మంది కాపు కాసుకుని కూర్చున్నారట. ఇప్పటికే ఈ లిస్ట్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ విజయశాంతి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు తొలిసారి ఎన్నికై అసెంబ్లీ లోపలా, బయట.. ఫైర్ బ్రాండ్ లీడర్లుగా ఎస్టాబ్లిష్ అవుతున్న మరికొందరు యువ ఎమ్మెల్యేలకు కూడా అదృష్టం కలిసి రావచ్చని టాక్ నడుస్తోంది.

# అఘోరీ ఆదాయం 30 వేల రూపాయిలు

**హైదరాబాద్ :** శవ్యాప్తంగా సంచలనం రేపిన 'అఘోరీ శ్రీనివాస్' ని అంత తేలికగా మర్చిపోగలమా?..మగవాడు అయినప్పటికీ లేడీ అఘోరీ గా మారి, మాయ మాటలు చెప్పి, అమాయకులను మోసం చేసి కోట్ల రూపాయిల సంపాదన అతి తక్కువ సమయం లోనే సంపాదించాడు. అంతే కాదు, ఇతను ఆడవాళ్లను లొంగదీసుకోవడం లో కూడా నేర్పరి. శ్రీ వర్షిణి అనే అందమైన అమ్మాయిని మాయ మాటలు చెప్పి తన వెంట తిరిగేలా చేసాడు. రెండు నెలల పాటు ఆ అమ్మాయి అతనితో కలిసి ప్రయాణం చేసింది. కుటుంబ సభ్యులు వర్షిణి కోసం వెతకాని ప్రదేశం అంటూ లేదు. అంతలా మాయ చేసి తన వెంట తీసుకొని వెళ్ళిపోయాడు. అయితే ఎట్టకేలకు అఘోరి శ్రీనివాస్ దుర్మార్గాలను గమనించిన పోలీసులు అతన్ని అదుపులో తీసుకున్నారు. అయితే రెండు నెలల పాటు అతనితో కలిసి తిరిగి శ్రీ వర్షిణి అనే అమ్మాయి, రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ ఇంటర్వ్యూ లో ఆమె మాట్లాడిన మాటలు చూస్తే ఆశ్చర్యపోక తప్పదు. ఆమె మాట్లాడుతూ 'రెండు నెలల పాటు నేను



అతనితోనే ఉన్నాను. దేవాలయాలకు బాగా తిప్పేవాడు, అక్కడ ప్రసాదాలు తీసుకోవడం, పడుకోవాలని అనుకుంటే ఎక్కడైనా పెట్రోల్ బంక్ వద్ద కారు ఆపేసి నిద్రపోవడం వంటివి చేసేవాడు. మంచి ఫేమ్ ఉన్న వ్యక్తి కాబట్టి, భక్తులు ఆయన కారు స్టిక్కరింగ్ ని చూసే వచ్చేవాళ్ళు. ఒక్కొక్కరు 500 , లేదా వెయ్యి రూపాయిలు ఇవ్వడం, కారు కి పెట్రోల్ ఫుల్ ట్యాంక్ చేయించడం, ఫుడ్ తినిపించడం, ఖరీదైన బట్టలు పెట్టడం వంటివి చేసేవారు. అలా రోడ్డు మీద వెళు న్న సమయం లో అతనికి ఎవరో ఒకరు ఎంతో కొంత డబ్బులు ఇస్తూనే ఉండేవాళ్ళు. అలా రోజుకి అతను పాతిక నుండి 30 వేల రూపాయిలు సంపాదించేవాడు. పెట్రోల్ ఫ్రీనే, డబ్బు ఫ్రీనే, ఆహారం ఫ్రీనే, ఇంకేమి ఉంది చల్లగా ంఅ పెట్టుకొని పాడుకోవడమే అతను చేసే పని' అంటూ చెప్పుకొచ్చింది. ఇంత జరుగుతుంటే మీకు అతన్ని ఎప్పుడు ప్రశ్నించాలని అనిపించలేదా అని యాంకర్ అడిగిన ప్రశ్నకు, వర్షిణి సమాధానం చెప్తూ 'ఆశ్రమాన్ని నిర్మించాలని అనేవాడు. నేను అతన్ని అప్పట్లో గుడ్డిగా నమ్మేసాను, ఒక ట్రాన్స్ లోకి వెళ్ళిపోయాను. అతనే లోకం అంటూ తిరిగాను కదా, అందుకే అన్నీ నమ్మేదాన్ని' అంటూ చెప్పుకొచ్చింది. మీ కుటుంబ సభ్యులు నిన్ను అతి కష్టం మీద వెతికి మూడు వారాల తర్వాత ఇంటికి తిరిగి తీసుకొచ్చారు కదా, అప్పుడు మళ్లీ మీరెందుకు పారిపోయారు అని యాంకర్ అడగ్గా 'దాదాపుగా పారిపోయాను అనే అనుకోండి, కానీ మధ్యలో కొంతమంది ఉన్నారు. వాళ్ళ వల్లే నేను వెళ్లాల్సి వచ్చింది' అంటూ చెప్పుకొచ్చింది.

## పురపాలక ఎన్నికలపై ప్రధాన పార్టీల ఫోకస్

-**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పురపాలక, కార్పొరేషన్ల కమిషనర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 12వ తేదీన తుది ఓటర్ల జాబితా, 13న పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి, వాటిని ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టి-పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని రాణి కుముదిని ఆదేశించారు. 16వ తేదీన పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటు ఫొటోతో కూడిన ఓటర్ల తుది జాబితా ఆయా వార్డుల్లోని పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రచురించాలని ఆమె సూచించారు.

మరోవైపు పురపాలిక ఎన్నికలపై ప్రధాన పార్టీలు గురి పెట్టాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను విశ్లేషించుకున్న ఆయా పార్టీల నాయకులు పుర బరిలో సమర్థులను నిలిపేందుకు సమాయత్తమవుతున్నారు. ఎలాగైనా అధ్యక్ష పీఠం దక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తున్నాయి. ఇందుకోసం పార్టీలో మంచి పేరు, వ్యక్తిత్వం కలిగిన వారిని ఎంపిక చేసే పనిలో ఆయా పార్టీల నాయకులు బిజీగా ఉన్నారు. పార్టీ బలం కొంత తోడైతే వ్యక్తిగతం కలిసి వస్తే గెలుపునకు బాటలు పడతాయని చాలా మంది భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే పార్టీ సమావేశాలను నిర్వహిస్తూ ఆశావహుల అభిప్రాయాలను కోరుతున్నాయి. ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటే పట్టణ ప్రాంతాలపై మరింత పట్టు ఉంటుందని, రానున్న ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు అవకాశముంటుందని నాయకులు చెబుతున్నారు.

**ఖర్చుల విషయంలో :** ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న వారు మిగతా సభ్యుల ఎన్నికకు కొంత ఆర్థికంగా సాయపడాలని చెబుతుండడంతో ఆశావహుల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు మారుతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీగా సమావేశాలు నిర్వహిస్తూ తమ నాయకులకు దిశానిర్దేశం చేస్తున్నాయి. పరిగి, కొడంగల్ ప్రాంతాల్లో బీజేపీ పట్టు లేకపోవడంతో తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో కనీసం కొన్ని వార్డు స్థానాల్లోనైనా పోటీ చేయాలని ప్రణాళిక రచిస్తోంది. ఎవరికి వారు ఖర్చులు పెట్టుకుంటే భారం ఉండదని భావిస్తున్నప్పటికీ ఛైర్మన్ పదవి ఎంపిక విషయంలో తేడాలొస్తే ఇబ్బందికరమని అంతర్గతంగా ఆలోచనలో పడ్డారు.

**రంగంలోకి తాజా మాజీలు :** ఎన్నికల రంగంలోకి తాజా మాజీలు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకోసం రిజర్వేషన్ల పరిస్థితి ఎలా ఉంటుందోనని వారు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఏ ప్రాంతంలో తమకు అనుకూల ఓటర్లు ఉన్నారు అనే దానిపై ఆరా తీస్తున్నారు. ఎక్కడ అవకాశం వచ్చినా పోటీకి సై అనే విధంగా సిద్ధమవుతున్నారు.

**భిన్న ఫలితాలతో మరింత అప్రమత్తం :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పలు మండలాల్లో భిన్నమైన ఫలితాలొచ్చాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈసారి అభ్యర్థులను ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకుంటోంది. కౌన్సిలర్ అభ్యర్థులు అన్ని స్థానాల్లో విజయం సాధించడంతోపాటు ఛైర్మన్ పదవిని దక్కించుకునేందుకు నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్‌రెడ్డి, తమ్మన్నగారి రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, కొప్పుల మహేశ్‌రెడ్డి పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ నాయకులను పిలుపునిచ్చారు.

## మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు

-**మొదటిపేజీ తరువాయి**

శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారాయన. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిది? అని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్.

**శ్వేతపత్రం విడుదల చేయాలి..**

'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలి. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోంది. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కవితను టార్గెట్ చేసిన కేటీఆర్ టీమ్



**హైదరాబాద్ :** శాసనమండలిలో మొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావోద్వేగంతో మాట్లాడింది కదా.. తమ కుటుంబ దైవం లక్ష్మీనరసింహస్వామి, తన ఇద్దరు కొడుకుల పై ఒట్టు వేసి.. తనది ఆస్తికోసం పోరాటం కాదని.. ఆత్మగౌరవం కోసం పోరాటమని చెప్పింది కదా.. పదేళ్లలో ఏం పీకి కట్టలు కట్టిన మని జాతీయస్థాయికి పోయినమని.. తన తండ్రి పరిపాలనను ఉద్దేశించి విమర్శించింది కదా.. ఇక ఎప్పుడైతే కవిత ఆ మాటలు మాట్లాడిందో.. అప్పటినుంచి కేటీఆర్ కాంపౌండ్ లో పనిచేసే వ్యక్తులు రెచ్చిపోవడం మొదలుపెట్టారు.సోషల్ మీడియాలో కవితను ఉద్దేశించి పిచ్చిపిచ్చిగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ఆమె ఉంటే ఎంత.. చస్తే ఎంత అన్నట్టుగా పోస్టులు పెడుతున్నారు. వాస్తవానికి ఇటీవల కాలంలో కవిత మీద కాంగ్రెస్ పార్టీ కంటే, కాషాయం పార్టీ కంటే గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియానే యుద్ధం చేస్తోంది. కవిత వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా పోస్టులు పెడుతోంది. ఇక కిరాయి యూట్యూబ్ ఛానల్స్ అయితే పిచ్చిపిచ్చిగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. కెసిఆర్ లాంటి మహానుభావుడి కడుపులో కవిత అనవసరంగా పుట్టిందని.. ఇప్పుడు తండ్రికి తలంపులు తెచ్చే దుర్మార్గానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తున్నారు. చెత్త అని, చెదలు అని, కేసుల మాఫీ కోసం కాంగ్రెస్ పార్టీ, బిజెపి నాయకులతో చేయి కలిపిందని ఆరోపిస్తున్నారు.త్వరలో కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతుందని.. ఇప్పటికే రేవంత్ రెడ్డి తో మంతనాలు జరిపిందని.. అందువల్లే భారత రాష్ట్ర సమితి మీద తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తోందని.. కొంతమంది నాయకులు ఆరోపిస్తున్నారు. ఇక మిగతా నాయకులైతే కవితను దారుణంగా తిడుతున్నారు. సోషల్ మీడియాలో.. ప్రధాన మీడియాలో కవితను ప్రశ్నిస్తూ గులాబీ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారంటే వారు ఏ స్థాయిలో అసహనంతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి కవిత లేవనెత్తుతున్నది తనకు జరిగిన అన్యాయం పైన.. తనది ఆస్తుల కోసం పోరాటం కాదని చెబుతూనే ఉంది. అలాంటప్పుడు కేటీఆర్ అనుకూల వ్యక్తులు ఆమెను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ఏంటి. కవిత సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత అయితే కేసీఆర్ లేకుంటే కేటీఆర్ మీద ఉంటుంది. మధ్యలో ఈ కిరాయి యూట్యూబర్లకు ఏం అవసరం. ఈరోజు బిస్కెట్లు పడేస్తున్నారు కాబట్టి కుక్కల మాదిరిగా తోకలు

ఊపుతారు. ఆ తదుపరి ఏం చేస్తారని కవిత వర్గం నాయకులు ప్రశ్నిస్తున్నారు.కవిత కూడా తన సోషల్ మీడియాను బలోపేతం చేసింది. ట్విట్టర్లో కవితక్క అప్డేట్స్ పేరుతో ఒక ఎకౌంటు ఓపెన్ అయింది. అందులో ప్రధానంగా సంతోష్ రావు చేసిన అక్రమాలు.. హరీష్ రావు చేసిన దుర్మార్గాలు ప్రస్తావిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అధికారంలో 10 సంవత్సరాలలో తెలంగాణలో ఏం జరిగింది.. ఏ పథకంలో ఎంత నొక్కారు.. అనే విషయాలను కవితక్క అప్డేట్స్ అనే అకౌంట్ ద్వారా బయటపెడుతున్నారు. దీంతో గులాబీ పార్టీకి. ఆ పార్టీ అనుకూల కిరాయి సోషల్ మీడియాకు బలమైన సమాధానం చెబుతున్నారు. త్వరలో కవిత రాజకీయ పార్టీ పెడుతుంది కాబట్టి.. అది కూడా లాంచనమే కాబట్టి.. కవితక్క వర్సెస్ గులాబీ పార్టీ అన్నట్టుగా పొలిటికల్ వ్యవహారం సాగుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రజల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని సైబరాబాద్‌లో కొనసాగించాలి

నియోజకవర్గాన్ని ముక్కలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడటం లేదు..

రాజేంద్రనగర్ నియోజకవర్గం అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారుతుంది..

రాజేంద్రనగర్ ను ముక్కలు చేయనివ్వం..... అఖిలపక్ష సమావేశం తీర్మానం..

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి









**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఓట్ల రాజకీయాలతో రాజేంద్రనగర్ అస్తిత్వమే అయోమయంలో పడిందని రాజేంద్ర నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్‌లో కలిపితే నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోతుందని అన్నారు. శనివారం డైరీఫార్మ్ చౌరస్తాలోని ఐబీ ప్యాలెస్ లో రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిల్ రౌండ్ టేబుల్ సమావేశం పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ...రెండు సర్కిళ్లను హైదరాబాద్ కార్పొరేషన్ కలిపితే రాజేంద్రనగర్ నియోజకవర్గం అస్తిత్వమే ప్రశ్నార్థకమవుతుందన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ముక్కలు చేస్తామంటే సహించేది లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్ ప్రాంతంలో కలపాలి లేదంటే 300 డివిజన్ లతో కూడిన హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో విలీనం చేయాలన్నారు. ఎల్బీనగర్ మహేశ్వరం రాజేంద్రనగర్ శేర్లింగంపల్లి నియోజకవర్గాలతో కూడిన సైబరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాన్ని ముక్కలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. నియోజకవర్గ సమస్యపై మాట్లాడాల్సిన ఎమ్మెల్యే దుబాయ్ జల్సాలు చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గాన్ని ముక్కలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని లేదంటే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడి పోతుందని సమావేశంలో వివరించారు.అన్ని పార్టీ నాయకులు అందరూ ఒక్క తాటిపైకి వచ్చి రాజేంద్రనగర్ నియోజకవర్గంను కాపాడుకోవలసి బాధ్యత అందరిపై ఉందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో పోరెడ్డి ధర్మారెడ్డి మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,సీపీఐ జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,కోలన్ సుభాష్ రెడ్డి,అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ చలసని విష్ణుమూర్తి,నర్సింహారెడ్డి రాజు,గుంటి రాజ కుమార్,మాగని శివ,ముక్రం ఖాన్ అహ్మద్ పటేల్, నవీన్ కుమార్,గుమ్మడి కుమార్ చిరంజీవి గిరిబాబు రాముయాదవ్, ఎడ్లకాడి సూర్యం జీవన్ దాస్,కె.గౌతం,రావుల జంగయ్య రాజేష్ యాదవ్,సరికొండ దుర్గేష్, నరేందర్ ముఖేష్ చిత్తారి జగదీష్ ఉదయ్ కిరణ్ రెడ్డి శ్రీను సాయిగౌడ్,మహాత్మ,శ్రీవర్ధన్ రెడ్డి,ఇ. రాజేష్ కుమార్ చిన్న,ప్రకాష్,మైసిరెడ్డి దేవదాస్ రవీందర్ సి.హరీష్ రావు,నవీన్,గోల్కొండ రాజుకుమార్ సి.నరేంద్ర రావు,నరేష్ యాదవ్ రాజు రియాజ్ సత్యం ప్రవీణ్,శేఖర్, హర్షద్ అశ్వక్,తదితరులు పాల్గొన్నారు.

# నేషన్ వాంట్స్ టూ నో!

ఆలోచన సరైంది కాకపోతే ఆచరణ వ్యర్థమవుతుంది. సంకల్పం మంచిది కాకుంటే ఫలితం బెడిసి కొడుతుంది. ప్రజా ప్రయోజనాలు పట్టకుండా.. స్వార్థ ప్రయోజనాలే పరమావధిగా మారి ఒక్కటైన ఏ బంధమైనా ఎక్కువకాలం నిలబడదు. దేశభక్తి ముసుగు వేసుకొన్న ఓ పార్టీ, నా కంటే దేశభక్తుడే లేడంటూ రంకెలేసే ఓ జర్నలిస్టు గురించే ఈ ఉపోద్ఘాతమంతా! పరస్పర ప్రయోజనాల మధ్య వాటాల పంపిణీ కుదరకపోవడంతో తెగదెంపులు చేసుకొన్న ఆ ఇద్దరి ఆసక్తికర కథ ఇది.

'కూరిమి గల దినములలో నేరములెన్నడును గలుగ నేరవు. మరియా కూరిమి విరసంబైనను నేరములే తోచుచుండు' అన్నట్టు.. మొన్నటివరకూ ఆ పార్టీని అకాశానికెత్తి, ఆ పార్టీ పెద్దలు ఏంచేసినా దేశ శ్రేయస్సు కోసమేనంటూ కలరింగ్ ఇచ్చిన ఆ అరుపుల జర్నలిస్ట్ ఉన్నట్టుండి ప్లేటు ఫిరాయించాడు. అప్పటివరకూ భుజాన మోసిన పార్టీనే లక్ష్యంగా చేసుకొంటూ వాక్బాణాలు సంధిస్తున్నాడు. హఠాత్తుగా జరిగిన ఈ పరిణామంపై సర్వత్రా చర్చ మొదలైంది. అయితే, కౌటిల్యుడికి కూడా అందని ఓ కుటిల ఆర్థిక-అసూయాపర్వం ఈ విరసంలో దాగున్నదని జర్నలిస్టు వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. ఆ కథా కమామీషు పూర్తిగా అర్థం కావాలంటే ఓ 20 ఏండ్ల వెనక్కి వెళ్లాలి.

మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్న ఆ అరుపుల జర్నలిస్ట్ ఈశాన్య రాష్ట్రమైన అసోం నుంచి వచ్చాడు. విద్యాభ్యాసం తదితరాల గురించి వదిలిపెడితే, దేశంలోని ప్రఖ్యాత ఇంగ్లీష్ మీడియా ఛానళ్లలో ఆయన పనిచేశాడు. ఓ ప్రధాన ఛానల్‌లో ప్రైమ్‌టైమ్‌లో ప్రసారమైన 'నేషన్ వాంట్స్ టూ నో' అనే షోలో ఈ జర్నలిస్ట్ అరిచిన అరుపులకు ఆయనకు పెద్ద క్రేజ్ వచ్చిపడింది. దేశభక్తి ముసుగేసుకొన్న ఓ పార్టీని మోస్తూ.. తనకు తానుగా ఓ గొప్ప దేశభక్తుడిగా ఫీలయ్యే ఈ జర్నలిస్ట్ జీవితం 2014లో మలుపుతిరిగిందనే చెప్పాలి. తాను మోసే పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతో ఈ జర్నలిస్టు ఆడింది ఆట.. పాడింది పాటగా సాగింది. అంతే కాదండోయ్.. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీని తొలిసారిగా ఇంటర్వ్యూ చేసింది కూడా ఈ అరుపుల మహాశయుడే.

హనీమూన్ పీరియడ్: అప్పటికే పలు ఛానళ్లలో యాంకర్‌గా పనిచేసి అనుభవాన్ని గడించిన ఈ అరుపుల జర్నలిస్టు.. ఓ ఇంగ్లీష్ న్యూస్ ఛానల్‌ను స్వతహాగా ప్రారంభించాలనుకున్నాడు. అంతే, 'రాజు తలుచుకొంటే..' అన్నట్టు అరుపుల జర్నలిస్ట్ ప్రారంభించే ఛానల్‌లో దేశభక్తి ముసుగు పార్టీకి చెందిన ఓ కీలక నేత ప్రధాన పెట్టుబడిదారిగా చేరాడు. ఓ ప్రధాన సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉన్నత హోదాలో పనిచేసిన మరొక వ్యక్తి కూడా సహ పెట్టుబడిదారిగా చేరడంతో నిధులకు లోటు లేకుండాపోయింది. 2017లో ప్రారంభమైన ఈ ఛానల్‌లో పొద్దస్తమానం ముసుగు పార్టీ భజనే. ఆ పార్టీని విమర్శించేవారిని లైవ్‌లోనే చీల్చిచెండాడుతూ స్వామిభక్తిని చాటుకోవడమే లక్ష్యమన్నట్టు ఈ జర్నలిస్ట్ వ్యవహరించేవాడు. తమ రాజకీయ ప్రయోజనాలు కాపాడుతున్న సదరు జర్నలిస్టుకు కూడా ఆ పార్టీ ఆర్థికంగా ఎంతో ఊతమిచ్చింది. సొంతంగా నిలదొక్కుకొనే స్థాయి రావడంతో తొలి



పెట్టుబడిదారులకు ఎంతో కొంత లాభాలను ముట్టజెప్పి.. ఛానల్‌ను పూర్తిగా నియంత్రణలోకి తెచ్చుకున్నాడు. ఆ తర్వాత హిందీ, బెంగాలీ, కన్నడలోనూ అదే బ్రాండ్ పేరిట ఇతర ఛానళ్లను ప్రారంభించాడు. అలా 2017లో మొదలైన ఈ అరుపుల జర్నలిస్టు సొంత మీడియా నెట్‌వర్క్ హనీమూన్ పీరియడ్ 2024 లోక్‌సభ ఎన్నికల వరకూ నిరాటంకంగా సాగింది. తేడా కొట్టిందిక్కడ..: 2024 లోక్‌సభ ఎన్నికల్లో దేశభక్తి ముసుగు పార్టీకి అనుకోని షాక్ తగిలింది. సింగిల్ మెజారిటీతో మూడోసారి అధికారంలోకి వస్తామనుకొంటే, మిత్రపక్షాల మద్దతు తప్పనిసరైంది. దీంతో ఆ పార్టీ కారణాలను వెతికే పనిలో పడింది. హిందీ బెల్ట్‌లో అనుకున్నన్ని సీట్లు రాలేదని గ్రహించింది. అరుపుల జర్నలిస్టును నమ్మే స్థితిలో ఎవరూ లేరని, అతని అతి ప్రచారమే ఒకవిధంగా తమ కొంప ముంచిందని విశ్లేషణకు వచ్చింది. ఇదే సమయంలో బెంగాల్, కర్ణాటకల్లో తన ప్రత్యర్థి పార్టీలతో ప్రకటనల కోసం అరుపుల జర్నలిస్టు ప్రయత్నాలు ముమ్మరం చేశాడని ముసుగు పార్టీ పెద్దలకు ఎవరో ఉప్పందించారు. దీంతో అరుపుల జర్నలిస్టును వదిలించుకోవడమే గాకుండా, తమకు మంచి ప్రచారం కల్పించే మార్గాలను ముసుగు పార్టీ పెద్దలు వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే అరుపుల జర్నలిస్టుకు సమ ఉజ్జీలుగా చెప్పుకొనే ప్రధాన హిందీ న్యూస్ ఛానల్ ఆజ్‌తక్‌లో పనిచేసే యాంకర్లు సుధీర్ చౌదరీ, అంజనా ఓం కశ్యప్‌పై, అలాగే అంబానీకి చెందిన మరో ఛానల్ న్యూస్ 18లో పనిచేసే మరో లేడీ యాంకర్ రుబికా లియాఖత్‌కు ముసుగు పార్టీ ఆశీర్వాదం లభించింది. అంతేకాదు, సుధీర్‌కు ఏకంగా ప్రభుత్వ మీడియా ఛానల్‌ను అప్పగించింది ఆ ముసుగు పార్టీ. అయితే, తనను కాదని తన దగ్గర ఓనమాలు నేర్చుకొన్నవారికి ముసుగు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించడం అరుపుల జర్నలిస్టుకు నచ్చలేదు. పార్టీ కోసం తాను ఇంత చేస్తే.. తనను నట్టేట ముంచేస్తారా? అనే భావన ఆ జర్నలిస్టులో క్రమంగా పెరిగింది. అగ్గికి ఆజ్యం పోసినట్టు.. ఇటీవల కలెక్షన్ల వర్షం కురిపించిన ఓ బాలీవుడ్ గూఢచారి సినిమాలో ముంబై పేలుళ్ల సీన్‌ను అడ్డుపెట్టుకొని తనను ముసుగు పార్టీ పెద్దలు పరోక్షంగా టార్గెట్ చేయడాన్ని అరుపుల జర్నలిస్టు జీర్ణించుకోలేకపోయాడు. దీంతో ముసుగు పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌తోనే వాగ్వివాదానికి దిగాడు. అయితే, ఊహించనివిధంగా ఈ అరుపుల జర్నలిస్టుకు అటునుంచి బెదిరింపులు వచ్చాయి. గతంలో నమోదైన కేసుల చిట్టా బయటపడుతుందని అటువైపు వారు బ్లాక్‌మెయిల్‌కు దిగారు. దీంతో పాలుపోని అరుపుల జర్నలిస్టు తన రూటు మార్చాడు. అందుకే ఆ ఛేంజ్: గడిచిన 20 ఏండ్లుగా గుర్తుకురాని జర్నలిజం విలువలు.. ఉన్నట్టుండి గుర్తొచ్చినట్టు నటించడం ప్రారంభించాడు ఈ అరుపుల జర్నలిస్ట్. ఆరావళి మైనింగ్, కార్మిక చట్టాలు, ఢిల్లీ కాలుష్యం, ఇండిగో సంక్షోభం, కుల్‌దీప్‌సింగ్ సెంగార్.. ఇలా ఏ విషయాన్ని తీసుకున్నా ముసుగు పార్టీని టార్గెట్ చేస్తూ మాటల తూటాలు పేల్చడం మొదలుపెట్టాడు. మొన్నటివరకూ ముసుగు పార్టీని ఆకాశానికి ఎత్తిన ఈ అరుపుల జర్నలిస్ట్.. ఉన్నట్టుండి యూటర్న్ తీసుకోవడమేంటని? అందరూ చర్చించుకోవడం మొదలెట్టారు. తాను స్వతంత్ర జర్నలిస్టునని, దేశం కోసమే మాట్లాడుతానని నమ్మించే ప్రయత్నాలు మొదలుపెట్టాడు అరుపుల జర్నలిస్ట్. అయితే, అప్పటికే, జరగాల్సిన నష్టం జరిగింది. అరుపుల జర్నలిస్టును నమ్మే స్థితిలో ఇప్పుడు ఎవరూ లేరు. అయితే, అరుపుల జర్నలిస్టును నమ్మని జనం.. అతను చెప్తున్న తాజా విషయాలను మాత్రం విశ్వసిస్తున్నారు. ఎందుకో తెలుసా.. అవన్నీ నిజాలు కాబట్టి!! మొత్తంగా ప్రజా ప్రయోజనాలు పట్టకుండా.. స్వార్థ ప్రయోజనాలే పరమావధిగా మారి ఒక్కటైన ఈ బంధం ప్రస్తుతానికైతే విచ్ఛిన్నమైంది. అయితే, భవిష్యత్తులో ఈ బంధం తిరిగి ఒక్కటైనా ఆశ్చర్యపోనవసరం లేదు. ఎందుకంటే.. ఈ రెండూ దొందూ దొందే బాపతు కాబట్టి!!

## సంపాదకీయం

# కాలుష్య కట్టడి ఎలా...

ముంబై నగర వాయు కాలుష్య సంక్షోభంపై బాంబే హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి ఏళ్లు గడుస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారకపోవడానికి ప్రధాన కారణం డేటా లేకపోవడం . నిబంధనల అమలు లో వైఫల్యమేనని స్పష్టమవుతోంది. గాలి నాణ్యత క్షీణతకు, ఊపిరితిత్తుల వ్యాధులకు ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లేవని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పేర్కొనడం అందరి దృష్టిపథంలో ఉంది. అదే సమయంలో అసలు దానికి సంబంధం ఉందో లేదో నిర్ధారించే డేటా సేకరణ మాత్రం జరగలేదు. అది యాధృచ్ఛికమో.. లేక నిజంగానే కనెక్షన్ ఉందో తెలీదు కానీ.. ప్రభుత్వం " గాలి కాలుష్యకారకమైన వ్యాధులపై పోరాటానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నాం.." అని చెబుతూ ఉంటుంది. సెన్సార్లు పనిచేయకపోవడం అన్నది గాలి కాలుష్యం విషయానికి సంబంధించిన ఆందోళనలో ఒక పరిపాటిగా మారిపోయింది. కాలుష్య నియంత్రణ సెన్సార్లు అనేకచోట్ల పని చేయడం లేదని బాంబే హైకోర్టు స్వయంగా గుర్తించింది. నిర్మాణ ప్రాంతాల్లో కాలుష్య నివారణ మార్గదర్శకాలను అమలు చేస్తున్నట్లు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. అధికారిక డేటా అంతా బాగున్నట్లు భ్రమింపజేస్తున్నా, జనం అనుభవిస్తున్న కాలుష్యం మాత్రం వేరే కథ చెబుతోంది. జనసాంద్రతకు అనుగుణంగా సెన్సార్ నెట్‌వర్క్ లేకపోవడంతో, కోర్టులు కూడా సరైన సమాచారం లేని శూన్య స్థితిలో నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోంది.పాండమిక్ తర్వాత మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద ఆరోగ్య సంక్షోభం వాయు కాలుష్యమే అయినప్పటికీ, దీనిపై తగినంత శ్రద్ధ లేకపోవడం విచారకరం. ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో శ్వాస పీల్చడం అంటే రోజుకు పదుల సంఖ్యలో సిగరెట్లు తాగడంతో సమానమని వార్తలు వస్తున్నా, జనం దాన్ని అలవోకగా తీసుకుంటున్నారు. ఇది కేవలం ఆరోగ్య సమస్యే కాదు, పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల దేశంపై భారీ ఆర్థిక భారంగా పరిణమిస్తోంది. ముక్కలు ముక్కలుగా ఉన్న నిబంధనలు, ఆచరణకు సాధ్యం కాని విధానాల వల్ల వాయు స్వచ్ఛత లక్ష్యాలు నెరవేరడం లేదు.ఈ పరిస్థితికి చాలా కారణాలున్నాయి. సరైన నియంత్రణలు లేకపోవడం...వాటిని అమలు చేయడంలో సమన్వయ లోపం, ఆశావహ విధానాలు లేకపోవడం.. వాస్తవికత ఆధారంగా పనిచేయకపోవడం ఇవన్నీ కారణాలే. స్వచ్ఛమైన గాలి కోసం మనం విధించుకునే లక్ష్యాలు..వేగంగా పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాల మధ్య సమతుల్యం కూడా అవసరమే. నా దృష్టిలో, ఇవన్నీ రెండు ప్రధాన లోపాలున్నాయి. ఒకటి డేటా లేకపోవడం.. అదే ముఖ్యమైంది. ఇక రెండోది ప్రత్యక్ష ఆర్థిక ప్రోత్సాహకాలు, జరిమానాలు లేకపోవడం. (కాలుష్య నియంత్రణకు సంబంధించి) ఈ వ్యాసంలో ప్రస్తావించిన ఇతర కారణాలు సహా మిగతా అన్ని అంశాలు..ఈ మొదటి లోపాన్ని సరిదిద్దకుండా పరిష్కరించలేము. కాలుష్యాన్ని నియంత్రించాలంటే ప్రతి వార్డులో, ప్రతి లోకాలిటీలో తక్కువ ఖర్చుతో కూడిన ఆధునిక సెన్సార్లను ఏర్పాటు చేయాలి. కేవలం ముంబైని మాత్రమే కాకుండా, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ మొత్తాన్ని ఒకే 'ఎయిర్ షెడ్'గా పరిగణించి అధ్యయనం చేయాలి. సముద్రపు గాలుల వల్ల కాలుష్యం ఎక్కడి నుంచి ఎక్కడికి చేరుతుందో తెలిస్తేనే మూలాలను అరికట్టగలం. 2023లో ఎమి బాంబే, ఔఇఇఖీఎ వంటి సంస్థలు ఇచ్చిన నివేదికలను ఇప్పటికైనా అమలు చేయాలి. వీటితో పాటు, కాలుష్యం తగ్గించే వారికి పన్ను రాయితీలు ఇవ్వడం, ఉల్లంఘించే వారికి భారీ జరిమానాలు విధించడం వంటి 'ఫిస్కల్ ఇన్సెంటివ్స్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. బలమైన రాజకీయ సంకల్పం లేకపోతే, మనం పీల్చే గాలిని చూస్తూ కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోనే ఉండిపోతాం.శ రాజధాని ఢిల్లీని వాయుకాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. మరోవైపు ప్రపంచానికే పొగమంచు రాజధానిగా పేరుపొందిన చైనా రాజధాని బీజింగ్ గడచిన దశాబ్ద కాలంలో వాయు నాణ్యతను గణనీయ స్థాయిలో మెరుగుపరుచుకుంది. గడచిన వారం రోజులుగా ఢిల్లీలో వాయు నాణ్యత దారుణంగా పడిపోయిన నేపథ్యంలో ఈ గండం నుంచి గట్టెక్కడానికి చైనీస్ ఎంబసీ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న దరిమిలా ఉత్పన్నమయ్యే వాయు కాలుష్యంపైన ఎలా పోరాడాలో భారత్, చైనాకు తెలుసునని చైనీస్ ఎంబసీ అధికార ప్రతినిధి యూ జింగ్ తన పోస్టులో పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి రాత్రికి రాత్రే రాదని, కాని దాన్ని సాధించగలమని ఆమె తెలిపారు. డిసెంబర్ 15న ఢిల్లీలో వాయు ప్రమాణ సూచి(ఏక్యూ) 447 ఉండగా బీజింగ్‌లో 67 పాయింట్లు ఉంది. ఈ రెండు స్క్రీన్‌షాట్లను ఆమె తన పోస్టులో షేర్ చేశారు.మొదటి దశలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు బీజింగ్ తీసుకున్న చర్యలను ఆమె వివరిస్తూ ఎక్కువ కాలుష్యాన్ని వెదజల్లే పాత వాహనాలను తొలగించి యూరో 6 నిబంధనలను కఠినంగా అమలు చేసినట్లు ఆమె చెప్పారు. లైసెన్స్-ప్లేట్ లాటరీలు, బేసి, సరి సంఖ్య తేదీల్లో వాహనాలపై ఆంక్షలు, మెట్రో, ప్రజారవాణా వ్యవస్థలో భారీ పెట్టుబడులు పెట్టడం, విద్యుత్తు బస్సులు, వాహనాల వినియోగాన్ని పెద్ద ఎత్తున తీసుకురావడం వంటి చర్యలను ఆమె సూచించారు.రెండవ దశలో పారిశ్రామిక పునర్వ్యవస్థీకరణపై దృష్టి సారించాలని ఆమె తెలిపారు. బీజింగ్‌లో 3,000కు పైగా భారీ పరిశ్రమల మూసివేత లేక వేరే ప్రాంతాలకు తరలింపు జరిగినట్లు చెప్పారు. చైనాలోని అతి పెద్ద ఉక్కు తయారీ సంస్థల్లో ఒకటైన షౌగాంగ్‌ని వేరే చోటుకు తరలించడంతో 20 శాతం వాయు కాలుష్యం తగ్గినట్లు వివరించారు. ఖాళీ చేసిన ఫ్యాక్టరీల స్థలాలను పార్కులు, వాణిజ్య జోన్లు, టెక్ హబ్‌లుగా మార్చాలని ఆమె సూచించారు.

# కిష్టాపూర్ లో రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్





**ధన్వాడ,జనవరి10 (సూర్యరేఖ)** ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో కొనసాగుతున్న రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పరిశీలించారు కిష్టాపురం మందిపల్లిలో జరుగుతున్నటువంటి రైతు రిజిస్ట్రీ ప్రక్రియను సందర్శించడం జరిగింది.ప్రతి రైతు రైతు రిజిస్ట్రీ చేసుకోవాలి,కేంద్ర ప్రభుత్వం అందించే అన్ని పథకాలు లబ్ధి పొందుటకు తప్పనిసరిగా ప్రతి రైతు రైతు రిజిస్ట్రీ చేసుకోవాలి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రైతులు తమ యొక్క ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ వివరాలు మరియు ఆధార్ కు లింకు ఉన్న మొబైల్ నెంబర్ ను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద లేదా దగ్గరలోని మీసేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ జి.కొండయ్య మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఏఈఓలు జైన్ సింగ్, రాజు రైతులు పాల్గొన్నారు.

# కల్లూరులో మున్సిపాలిటీ భరిలో జనసేన

**జనసేన ఎంట్రీతో మున్సిపల్ బరిలో కొత్త సమీకరణాలు..**
**పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో జిల్లేళ్ళ మహేష్**

**ఖమ్మం,జనవరి10(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ రాజకీయాల్లో కీలక మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి.ఇప్పటివరకు అధికార ప్రతిపక్ష పార్టీల మధ్యనే సాగిన పట్టణ రాజకీయాలకు జనసేన పార్టీ ఎంట్రీ ఇవ్వనున్న సంకేతాలు స్పష్టంగా కనిపించడంతో,కల్లూరు రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామాల వరకే పరిమితమవుతుందని భావించిన జనసేన ప్రభావం ఇప్పుడు పట్టణాలకు విస్తరిస్తోందన్న సంకేతాలు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనే కనిపించాయి.పలు చోట్ల జనసేన అభ్యర్థులు సాధించిన విజయాలు పార్టీ శ్రేణుల్లో నమ్మకాన్ని పెంచగా,అదే ఊపులో మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించినట్టు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కల్లూరు మున్సిపాలిటీలో జనసేన తరఫున పోటీకి ఖమ్మం జిల్లా జనసేన నాయకుడు జిల్లేళ్ళ మహేష్ పేరు ముందుకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో జెడ్పీటీసీగా పోటీ చేసి మూడో స్థానం సాధించిన అనుభవం ఉన్న మహేష్,ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకుడిగా గుర్తింపు పొందారు. జర్నలిస్టుగా పనిచేసిన రోజుల్లో ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చిన మహేష్, సమస్యలతో బాధపడుతున్న ప్రజలతో నేరుగా మమేకమయ్యే వ్యక్తిగా పేరొందారు.అధికార కార్యాలయాల చుట్టూ తిరిగే సాధారణ ప్రజలతో పాటు నిలబడి వారి మాట వినే నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని స్థానికులు చెబుతున్నారు.ఈ ప్రయాణానికి రాజకీయ బలం చేకూర్చింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులు,పవన్ కళ్యాణ్‌ను జిల్లేళ్ళ మహేష్ పలుమార్లు వ్యక్తిగతంగా కలవడం,ఆయన రాజకీయ భవిష్యత్తుపై పార్టీ అధిష్టానం సానుకూలంగా ఉందన్న సంకేతంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ప్రజా సమస్యలే రాజకీయానికి కేంద్రబిందువు కావాలన్న పవన్ కళ్యాణ్ ఆలోచన మహేష్ రాజకీయ ప్రస్థానంలో కీలకంగా మారిందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.తెలంగాణలో పవన్ కళ్యాణ్ ప్రాధాన్యతను పెంచిన మరో అంశం కూడా ఈ రాజకీయ కథకు బలంగా మారింది.కరీంనగర్ జిల్లా కొండగట్టు అంజన్న దేవాలయ అభివృద్ధికి టీటీడీ నుంచి 39 కోట్ల రూపాయల నిధులు రావడం,పవన్ కళ్యాణ్ చొరవతోనే సాధ్యమైందన్న అభిప్రాయం భక్తులు,రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. దేవాలయ అభివృద్ధితో పాటు తెలంగాణ ప్రజల మనోభావాలకు దగ్గరైన



నాయకుడిగా పవన్ కళ్యాణ్ స్థానం మరింత బలపడిందని విశ్లేషకులు అంటున్నారు.ఈ అన్ని పరిణామాలు కల్లూరు మున్సిపాలిటీ రాజకీయాలను కొత్త దిశగా తీసుకెళ్తున్నాయి. జిల్లేళ్ళ మహేష్ అధికారికంగా బరిలోకి దిగితే అధికార పార్టీలకే కాకుండా ప్రతిపక్షాలకు కూడా జనసేన నుంచి ఊహించని సవాల్ ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.రాబోయే రోజుల్లో జనసేన పార్టీ నుంచి అధికారిక ప్రకటన,ప్రచార కార్యాచరణ వెలువడితే, కల్లూరు రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారడం ఖాయమని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## తాళ్లగడ్డ కబ్బడి స్టేడియంలో నేడు,రేపు స్వామి వివేకానంద క్రికెట్ టోర్నమెంట్..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి10(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి నేషనల్ యూత్ డేను పురస్కరించుకొని తాళ్ల గడ్డలోని రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో 11,12వ తేదీల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ. కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల యువతను ప్రోత్సహించాలని ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోందని,12వతేది ఫైనల్ పోటీలు జరుగుతాయని దేవర వంశీ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

**ఉప్పల్,జనవరి10(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం ఓల్డ్ రామంతపూర్ లో కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనాంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ...ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని రాజకీయంగా ఉన్నత పదవులకు చేరుకోవాలని ఆ



భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,సుర్వి మురళి గౌడ్,తవిడ బోయిన గిరిబాబు తదితరులు పాల్గొని మైనంపల్లి హనుమంతరావుకు జన్మదిన వేడుకలు తెలిపారు.

## విభిన్నమైన రంగులతో సరస్వతీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థుల ముగ్గులు

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి10(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి సరస్వతీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హిందూ సంప్రదాయంలో ప్రధాన పండుగల్లో అంగరంగ వైభవంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఒకటైన సంక్రాంతి పర్వదినాలను పురష్కరించుకుని పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్ బాల్ రాజ్ కావులే ఆదేశాలతో పాఠశాల ఇన్చార్జీ కే. మహేశ్వరీ పర్యవేక్షణలో విద్యార్థినులు వివిధ రంగులతో విభిన్నమైన మేళవింపులతో ముగ్గులు వేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బాల్ రాజ్ కావులే మాట్లాడుతూ... హిందూ సంప్రదాయంలో ప్రధాన పండుగల్లో సంక్రాంతి ఒకటని,పల్లెల్లో సంక్రాంతి పండుగ




పెద్ద పండుగ అని,మూడు రోజులు సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా ఆనందోత్సాహాల మధ్య జరుపు కుంటారని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్ర మంలో సునీల్,శ్వేతా తోరేన్ సుశాంత్ తోరేన్ తదితర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## విఘ్నేశ్వరా పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి10(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి లక్ష్మినర్సిహ్మనగర్ ప్రాంతంలోని విఘ్నేశ్వరా ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ప్రిన్సిపల్ జయశ్రీ ఆద్వర్యంలో విద్యార్థినులు దేవిప్యమానంగా పోటీ పడి ముగ్గులు వేసి సంక్రాంతి సంబరాల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్య పాల్గొని వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా బీరప్పగారి గాలయ్య మాట్లాడుతూ...దేశ సంస్కృతి సంప్రదాయాలను మరువరదన్నారు.మూడు రోజుల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు సంజు, ఆఫ్సా,హారిక రెడ్డి,ఆశియా,నైలా,హేమ,లావణ్య,తదితరులు పాల్గోన్నారు.

## గౌతం మాడల్ హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థుల ముందస్తు సంక్రాంతి సంబరాలు..




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి10 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలం, వెంకటాపూర్ గ్రామానికి సంబంధించి గౌతమ్ మోడల్ హైస్కూల్ పాఠశాల నందు2026,ఆంగ్ల నూతన సంవత్సరంలో భాగంగా ముందస్తు గౌతమ్ పాఠశాల హైస్కూల్ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ముందుగానే సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.సంబరాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు,కైట్ ఫెస్టివల్,రంగ వల్లుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ రాధిక,ఉపాధ్యాయ బృందం,పాఠశాల సిబ్బంది,పాల్గొన్నారు.

## భాగ్యనగర్ యువ సంఘటన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో ఉచిత వైద్య సేవలు..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి10(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ కాంటెస్టెంట్ కార్పొరేటర్,భాగ్యనగర్ యువ సంఘటన్ అధ్యక్షులు కట్ల అశోక్ ఆధ్వర్యంలో కార్వాన్ లోని శ్రీసరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ లో 11వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు,ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతోందని,అందులో ఉచిత వైద్య సేవలు అందించబడతాయని కట్ల అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కట్ల అశోక్ మాట్లాడుతూ...అపోలో ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ మరియు రీసెర్చ్ హైదరాబాద్,అపోలో మెడికల్ కాలేజీల వైద్యులు ఈ వైద్య శిభిరంలో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ వైద్య శిభిరంలో సాధారణ వ్యాధులకు వైద్య సేవలు,సాధారణ సర్జరీ వైద్య సేవలు,స్త్రీ ప్రసూతి సంబంధిత వైద్య సేవలు,ఎముకల వ్యాధుల వైద్య సేవలు,చిన్నపిల్లల వైద్య సేవలు చెవి ముక్కు,గొంతు సమస్యల వైద్య సేవలు,చర్మ సంబంధిత వైద్య సేవలు పళ్లకు సంబంధించిన ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతోందని పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కట్ల అశోక్ కోరారు.

# ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర -2026 డైరీని లాంఛనంగా ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్






**బెస్ట్ కాలనీ అవార్డు అందుకున్న ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్..**

**ఉప్పల్,జనవరి10 (సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.విజయ మోహన్ వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర- 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు,బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని ఆవిష్కరించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...2005 సంవత్సరంలో ఏర్పాటైన ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిహెచ్ఎంసి ద్వారా ఎన్నో అవార్డులు రివార్డులు పొందిందని,బెస్ట్ కాలనీ అవార్డుగా పది లక్షల రూపాయలు పారదోషకం జిహెచ్ఎంసి కమిషనర్ ద్వారా అందుకున్న ఏకైక కాలనీ ప్రశాంత నగర్ కాలనీ అని,ఫౌండర్ ప్రెసిడెంట్ కీర్తిశేషులు సూదిని రామలింగారెడ్డి కాలనీ నిర్మాణంలో వారి సేవలు మరువలేనివని గుర్తు చేశారు.కాలనీలో మౌలిక సదుపాయాలకు మా వంతు కృషి చేశామని, నూతనంగా ఇంకో రెండు సిసి రోడ్ల కూడా మంజూరు అయ్యాయని వాటిని కూడా సంక్రాంతి పండగ తర్వాత మొదలు పెడతామని అన్నారు.ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ మోహన్ మాట్లాడుతూ. కాలనీలో 2026 డైరి ఆవిష్కరణ 10వ సంవత్సరమని పది సంవత్సరాల నుండి కాలనీ డైరీ ఆవిష్కరణ చేస్తూ ఇంటింటికి డైరీలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.డైరీలో ముఖ్యంగా కాలనీలో జరిగే అభివృద్ధి పనులను,వివిధ శాఖల అధికారుల ఫోన్ నెంబర్లు,కాలనీ రెసిడెంట్ల ఫోన్ నెంబర్లతో పాటు కూడిన సమాచారం అందులో పొందుపరుస్తామని తెలిపారు.ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యంగా ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండే ఏకైక కార్పొరేటర్,బన్నాల గీతప్రవీణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్..విజయ మోహన్,కార్యదర్శి కృష్ణస్వామి, ఉపాధ్యక్షులు ముత్యంరెడ్డి,జాయింట్ సెక్రెటరీ లు సాంబిరెడ్డి సుబ్బారెడ్డి ,ట్రెజరర్ ప్రవీణ్ జాయింట్. ట్రెజరర్ నాగేశ్వరరావు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ లక్ష్మీభూమేష్ విజయలక్ష్మి శ్రీకాంత్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,మాస శేఖర్,ముద్దం శ్రీనివాస్ యాదవ్ రామాంజనేయులు, మార్క శీను బాలకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ముగ్గుల కార్యక్రమంలో పాల్గొన్న ఆడపడుచులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించిన గడ్డం సాయికిరణ్



**ఉప్పల్,జనవరి10(సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ రామిరెడ్డినగర్, వాసవి నగర్, శ్రీనగర్ కాలనీలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గులు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో కాలనీ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.ముగ్గులు కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ హాజరై ప్రతి ఆడపడుచికి బహుమతులు అందజేసి మహిళలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళల భాగస్వామ్యంతోనే సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలపడతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొని,మహిళల మధ్య ఐక్యత, ఉత్సాహం మరింత పెరిగిందని కాలనీవాసులు పేర్కొన్నారు.స్థానికుల సహకారంతో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జయమ్మ, నిర్మల ప్రభావతి లక్ష్మిజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు..



**కామారెడ్డి,జనవరి10 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో శాసనసభ్యులు మదన్మోహన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే మదన్మోహన్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.సదాశివ నగర్ మండలం అమర్లబండ గ్రామ నూతన సర్పంచ్,ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్లు తమ విధులపై పూర్తి అవగాహనతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు అందరూ ఒక జట్టుగా కలిసి పనిచేయాలని అన్నారు.గ్రామంలో రోడ్లు స్పష్టంగా కనిపించేలా అభివృద్ధి చేయాలని తెలిపారు.డ్రైనేజీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి వీధిలో వీధిదీపాలు వెలిగేలా చూడాలని అన్నారు.ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలిపారు.గ్రామాభివృద్ధికి సంబంధించి సర్పంచ్కు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.గ్రామ పంచాయితీలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేయాలని సూచించారు.నెలకు రెండు సార్లు గ్రామ పంచాయితీ పాలకవర్గం మొత్తం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలన్నారు

# ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు



**నిజాంపేట,జనవరి10(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శనివారం స్థానిక రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలను మాజీ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆలయంలో ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.తండ్రి బాటలోనే తనయుడు మైనంపల్లి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.మైనంపల్లి హనుమంత రావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నమని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అవరోదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో సర్పంచుల పోరం అధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షులు బొమ్మన మల్లేశం పంజామహేందర్ వై.వెంకటేశం రవీందర్ రెడ్డి,కొమ్మట బాబు చింతలస్వామి,కొమ్మట సత్యనారాయణ ఉపసర్పంచు ఆకుల మహేష్,లక్ష్మా గౌడ్ రామచందర్ నాయక్,బాబు నాయక్ రాజేష్, శ్రీనివాస్,వెంకట్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# రంగోలి పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జనవరి10 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని సాయి సుకావిస్తా లోని బాస్కెట్బాల్ కోర్టులో శనివారం నిర్వహించిన ఎస్ఎస్ వి స్వీట్ లేడీస్ రంగోలి పోటీలు2026 ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశం ఇస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తూ మహిళలకు వేదిక కల్పిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ రంగోలి పోటీల్లో అనేక మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగోలీలతో ఆకట్టుకున్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. హబ్సిగూడ బీఆర్ఎస్ నాయకురాలు రజితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ నాయకులు,స్థానిక నాయకులు డాక్టర్ బి.వి చారి, కాలేరుజైనవీన్ మహిళలు కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు,పత్రిక రంగానికి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి టికే లక్ష్మణరావు..

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు**




**మంచిర్యాల,జనవరి10(సూర్యరేఖ)** పత్రిక రంగానికి జర్నలిస్టులకు కే.లక్ష్మణరావు అందించిన సేవలు మరువలేనివని టిడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మైక్రో.కాం కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో పలువురు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులతో కలిసి లక్ష్మణరావు ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇటీవల అనారోగ్యంతో మరణించిన లక్ష్మణరావు నాలుగు దశాబ్దాల పాటు పలు ప్రధాన పత్రికల్లో సేవలను అందించారని అదేవిధంగా జర్నలిస్టులకు సైతం పలు సేవలను చేశారని,ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సబ్బని భాస్కర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్ శ్రీనాథ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మడ్డి వేణుగోపాల్ గౌడ్,సభ్యులు నెల్లూరి శ్రీనాథ్,దాసరి సుధాకర్,వలస మణిరాజ్,నౌండ్ల సతీష్,కొడం రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## రిషి హైస్కూల్లో బసవన్న సంక్రాంతి సంబరాలు..

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి10 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండల కేంద్రంలోని రిషి హైస్కూల్ లో విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ పద్ధతుల్లో గంగిరెద్దుల వేషధారణతో వారి కృత్యాలను అద్భుతంగా ప్రదర్శించి,అందరినీ ఆకట్టుకున్నారు.అలాగే హరిదాసు వేషధారణలో పాల్గొన్న పిల్లలు సంప్రదాయ గీతాలు,ఉట్టి పడేలా నృత్యాలతో సంక్రాంతి సంస్కృతిని మరింత ఉజ్జ్వలంగా ఈ కార్యక్రమాలు పిల్లలకు ఎంతో ప్రతిభంభించడం,ఆనందాన్ని కలిగించడమే కాకుండా,మన సాంప్రదాయాలు పట్ల గౌరవం,ఆసక్తి పెంపొందించేలా నిలిచాయి.పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావ రణంతో కళకళ లాడింది. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.



# నాచారంలో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

## కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగంపై తీవ్ర ఆగ్రహం..





**ఉప్పల్,జనవరి10(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ ఎర్రకుంటలోని పటేల్ కుంట చెరువులోకి మురుగునీరు చేరకుండా అరికట్టేందుకు కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో జిహెచ్ఎంసి ఇరిగేషన్ వారు చేపట్టిన సివరేజ్ డైవర్షన్ పనులు సుమారు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యాయి. అయితే ప్రజాధనంతో చేపట్టిన ఈ కీలక పనులు సుమారు 80శాతం మాత్రమే పూర్తిచేసి మధ్యలోనే నిలిపివేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ అసంపూర్తి పనుల వల్ల చెరువులోకి మురుగునీరు యథావిధిగా చేరుతుండటంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ పలుమార్లు ఇరిగేషన్ అధికారులను మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలని విన్నవించినప్పటికీ,"కాంట్రాక్టర్ రావడం లేదు" అంటూ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేయడం జరిగింది. తాజాగా వెలుగులోకి వచ్చిన నిజం ఏమిటంటేకోటి 80 లక్షల రూపాయలతో చేపట్టిన డైవర్షన్ పనులు సరైన లెవెల్ లేకుండా, సాంకేతిక లోపాలతో నిర్మించబడిన కారణంగానే కాంట్రాక్టర్ అధికారులు చేసిన పనులకు బిల్లులు చెల్లించారని అనంతరం పనులు మధ్యలోనే వదిలి వెళ్లిపోయాడు. ఇది అధికారుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా మారింది. ఈతీవ్రమైన అంశాన్ని జిహెచ్ఎంసి కమిషనర్, విజిలెన్స్ అధికారులకు కార్పొరేటర్ ఫిర్యాదు చేయడంతో శనివారం విజిలెన్స్ సిఐ. అమృత్ రెడ్డి విజిలెన్స్ ఏఈ. రోహిత్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈ. ఆంజనేయులు,కమురుద్దీన్ వారి సిబ్బంది పటేల్ కుంట చెరువు వద్దకు చేరుకొని డైవర్షన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలన అనంతరం ఈ పనులు పూర్తిగా అధికారుల,కాంట్రాక్టర్ తప్పిదం వల్లే ప్రజలకు ఉపయోగం లేకుండా పోయాయని విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చారు. మొత్తం వ్యవహారంపై కమిషనర్ కి పూర్తి స్థాయి నివేదిక అందజేస్తామని విజిలెన్స్ అధికారులు కార్పొరేటర్‌కు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ...మాకు ఎవరి మీద కక్షగాని కోపం గాని లేదు బాధ్యులకు శిక్ష పడాలననే ఉద్దేశం లేదు. ప్రజాధనంతో చేపట్టిన డైవర్షన్ పనులు సరైన డిజైన్,సరైన లెవెల్‌తో తిరిగి నిర్మించి చెరువులోకి వచ్చి చేరుతున్న మురుగునీరును డైవర్షన్ చేయడంతో చెరువులోకి శుద్ధి చేయబడిన నీళ్లు వస్తే నాచారంలో దోమల సమస్య పూర్తిగా తొలగిపోతుందని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,విఠల్ యాదవ్,కట్ట బుచ్చన్నగౌడ్, మంగోల్ శివకుమార్ చంద్రశేఖర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. ౦

## సోమనాథ్ ఆలయం 75 సంవత్సరాలు పునర్నిర్మాణం సందర్భంగా శ్రీపార్వతి రాజరాజేశ్వర ఆలయంలో బిజెపి నాయకులు పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పూజలు





**ఉప్పల్,జనవరి10 (సూర్యరేఖ)** సోమనాథ్ ఆలయం గత వెయ్యి సంవత్సరాలుగా ముష్కరుల దాడులకు గురవ్వుతూ విధ్వంసం తర్వాత పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సోమనాథ్ ఆలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూచన మేరకు డివిజన్లోని నాయకులు కార్యకర్తలు నాచారం చౌరస్తాలోని శ్రీపార్వతి రాజమహేశ్వర ఆలయంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా సోమనాథ్ ఆలయంపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ విదంగా ముష్కరుల దాడిలో ధ్వంసమై పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు బిజెపి నాయకులు శివాలయంలో పూజ కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు,ప్రతి హిందువు మేల్కొని హిందూ ఆలయాలు,హిందూ సమాజంపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి రాజి రెడ్డి,హన్మంత్ బిరాదర్,డివిజన్ ఉపాధ్యక్షుడు వెంకట్ నాయక్,యోగేశ్వర్ రెడ్డి గంధమల్ల గోపి,రమేష్ సురేందర్ వేణు కందారి వెంకటేష్ శుక్లాజి పద్మరెడ్డి,అజిజ్ భాయ్ సురేష్ క్రాంతి కుమార్ మంజులవాణి అరుణ పార్వతి మరియు ఇతర నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# శ్రీకాలభైరవ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి,జనవరి10 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీకాలభైరవ స్వామి ఆలయంలో నూతనంగా నియమితులైన చైర్మన్ మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ హాజరై, ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ..."నేను పుట్టింది, పెరిగింది ఈ శ్రీకాలభైరవ స్వామి చెంతనే. పుట్టిన నేలకు సేవ చేసే అదృష్టం అందరికీ రాదు. ఆ అదృష్టం నాకు లభించింది. నా చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం జరగడం ఎంతో సంతోషంగా ఉంది"అని తెలిపారు. దక్షిణ కాశిగా పేరొందిన ఈ ఆలయ అభివృద్ధి కోసం తొలిసారిగా అసెంబ్లీలో గళం విప్పి మాట్లాడానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి మన అందరి బాధ్యత అని,కమిటీ సభ్యులు నిత్యం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని,ఆలయ సంప్రదాయాలు, కట్టుబాట్లను కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్‌కు మరియు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మదన్మోహన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఇంద్రాణి మహావిద్యాలయ పాఠశాలలో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలు




**నాంపల్లి, హైదరాబాద్,జనవరి10(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ఇమాంపురా ప్రాంతంలోని ఇంద్రాణి మహావిద్యాలయ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఓడి ఇంద్రాణి అశోక్ కుమార్ సూచనల మేరకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జియాగూడ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ ఎమ్. మిథిలేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్య జ్యోతి,ల పర్యవేక్షణలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి మంటలు వేసి,తీరొక్క రంగులతో ముగ్గులు వేసి ఘనంగా సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పోటీ ప్రపంచంలో విద్యార్థిని,విద్యార్థులు చదువుతో పాటు పండుగల సంస్కృతి సంప్రదాయాలను మరువకూడదన్నారు. చదువులో ప్రావిణ్యం చూపి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ప్రియాంశు శ్రీవాస్తవ్,అకడమిక్ కోఆర్డినేటర్ సింధూజ,ఇంచార్జ్ శ్వేత మీనాక్షి,శిరీష,ఆఫీస్ సబార్డినేట్ మిస్టర్ రిజ్వాన్,ఫ్లోర్ ఇంచార్జ్ రవి,టీచర్లు రాధిక మహేశ్వరి సరిత అనసూయ భాగ్యరేఖ వనిత ప్రియ,రేష్మ స్వర్ణలత ప్రగతి,అశ్విని,నర్సింగ్ రావు వీరేందర్ మాన్వి నితీష తదితరులు పాల్గొన్నారు.

### నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ..



**నిజాంపేట,జనవరి10(సూర్యారేఖ)** మెదక్,మల్కాజ్గిరి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి హనుమంతరావు జన్మదిన పురస్కరించుకొని కొరివిపల్లి గ్రామంలో హనుమంతరావు బర్తే ఫంక్షన్ లో నవ తెలంగాణ క్యాలెండర్ ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ ఏడి వీటి మల్లేశం, నిజాంపేట నవతెలంగాణ రిపోటర్ బండారి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

### మొదటి జ్యోతిర్లింగ దేవాలయం పునఃనిర్మాణం సందర్బంగా కార్వాన్ లో పూజలు..



**నాంపల్లి, హైదరాబాద్,జనవరి10(సూర్యరేఖ)** గుజరాత్ లోని సౌరాష్ట్ర ప్రాంతం ప్రభాస్ పటాన్ (వేరావల్ దగ్గర) ఉన్న సోమనాథ్ ఒకటవ జ్యోతిర్లింగ దేవాలయం పునఃనిర్మాణం సందర్బంగా కార్వాన్ లో శివదీక్ష స్వాములు వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథులుగా గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దేవర వంశి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చారాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి శివదీక్ష గురుస్వామి ప్రభుపూజారి బి. వెంకటేష్,నరసింహ నాగరాజ్ అంజి రమేష్,తదితర శివస్వాములు పాల్గొన్నారు.

### లక్ష్మీగూడలో సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన హౌసింగ్ బోర్డుకాలనీ అసోసియేషన్ సభ్యులు



**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడికే రాజు,ప్రధాన కార్యదర్శి పి. హన్మండ్లు, రవీందర్,సభ్యులు విజయ్ కుమార్,నవీన్ కుమార్,నితీష్,లు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కాలనీ అభివృద్ధి కోసం రోడ్లు,డ్రైనేజీ,పబ్లిక్ పార్కులు అభివృద్ధి పరిచే విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (ఎచ్ఎమ్‌డీఏ) కమిషనర్‌కు పార్కుల అభివృద్ధి కోసం సిఫార్సులేఖ ఇచ్చారు. ఇంతకు ముందు ఎమ్మెల్యే సిఫార్సుల మేరకు రోడ్లు,డ్రైనేజీ పనులకు ఆమోదం అందినట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కాలనీవాసుల అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. స్థానికంగా సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని వివరించారు.

### పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై ఢీకొన్న రెండు కార్లు.. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్




**రాజేంద్రనగర్,జనవరి10 (సూర్యరేఖ)** పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఆరాంఘర్ నుండి మెహదిపట్నం వైపు వెళుతున్న రెండు కార్లు ఉప్పర్ పల్లి పిల్లర్ నంబర్ 175వద్ద ముందు వెళుతున్న కారు సడన్ గా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న కారును ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో ఎక్స్‌ప్రెస్ వేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పర్‌పల్లి నుండి ఆరాంఘర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దెబ్బతిన్న వాహనాలను క్రేన్‌లతో తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీశివ శంకర మహామయి దేవాలయంలో ఉప్పల్ బిజెపి నేతల పూజలు





**ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర**

**ఉప్పల్,జనవరి10 (సూర్యరేఖ)**సోమనాథ్ ఆలయం విధ్వంసం తర్వాత పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సోమనాథ్ ఆలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూచన మేరకు శనివారం శ్రీశివ శంకర మహామాయ దేవాలయం ఉప్పల్ డివిజన్ లో బిజెపి డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణింద్ర,సీనియర్ నాయకులు బలవంత చారి కమిటీ సభ్యులు అందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఫణీంద్ర మాట్లాడుతూ...సుమారు 1000 సంవత్సరాల కిందట గజిని మహమ్మద్ దండయాత్రతో సోమనాథ్ ఆలయం ధ్వంసం చేయడం జరిగింది. 1951లో పునర్నిర్మానం చేసి అప్పటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రారంభించడం జరిగింది 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో బిజెపి తెలంగాణ రాష్ట్రపార్టీ అధ్యక్షులు రామచంద్రరావు పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి,సీనియర్ నాయకులు షామీర్పేట్ హనుమంత్ రెడ్డి,జూలూరి శ్రీధర్ గుప్తా,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ఆడెపు రమేష్, మద్దెల పద్మ,మేనక, ఉప్పాజీ రాజు రామయ్య, గురువయ్య,ఆరూరి కిషోర్ అభిరామ్,స్వామి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజైన్ల ముగ్గులు వేసిన జియాగూడ దిశ్లోక ఉన్నత పాఠశాల విద్యార్థులు

**నాంపల్లి, హైదరాబాద్, జనవరి10(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ప్రాంతంలో గల దిశ్లోక ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి పర్వదినాని పురస్కరించుకొని విద్యార్థినుల చేత ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జియాగూడ దిశ్లోక ఉన్నత పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు పాల్గొని ప్రారంభించారు. విద్యార్థినులు హోరాహోరీ పోరులో ముగ్గులు వేసి ఉత్కంఠం రేపుతూ ఆధునిక,సాంప్రదాయ,గడీల ముగ్గులు వివిధ రంగులతో డిజైన్ల ముగ్గులు వేసి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముగ్గులతోనే పండగలకు కళ వస్తుంటుందని,సంక్రాంతి సందర్భంలో పెట్టే ముగ్గులు దీనికి ఉదాహరణ అన్నారు. కార్తీకమాసం మొదలుకొని సంక్రాంతి పూర్తి




అయ్యేంతవరకూ ముగ్గులతో ముంగిళ్ళను ఊరంతా నింపుతూ ఉంటారని,సంక్రాతి ముగ్గులను బంతి పూల రేకులతోను,గొబ్బెమ్మలతోను అలంకరిస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.తిరుమలరావు ఎస్.రతన్ ప్రకాష్ జైస్వాల్,బి.అన్వేష్,వైస్ ప్రిన్సిపాల్ వి.అమిత కోఆర్డినేటర్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సంకురాత్రి సంబరాలు ప్రతిభ స్కూల్లో

**ఖమ్మం,జనవరి10(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీలోని చంద్రుపట్ల రోడ్డులో గల ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సంక్రాతి సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాతి ని ప్రతింబించే బోగి మంటలు,బోగిపళ్ళు,గోబ్బెమ్మలు, హరిదాసులు రంగవల్లులు,సోదేమ్మ వేశాధారణలు ప్రత్యేక ఆకర్షణలుగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ విద్య సంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...సంక్రాంతి పండగ దేశవ్యాప్తంగా కుటుంబ సభ్యులు తమ బంధువులు అందరితో కలిసి సంతోషభరితమైన వాతావరణంలో సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారని తెలిపారు. సంప్రదాయబద్ధమైన ఏ అంశమైన రాబోయే తరాలకు ఉన్నతమైన ఆరోగ్యన్ని,మంచి ఆలోచన శక్తీని అందిస్తాయని





అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆయా పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికీ బహుమతులు ఆయన చేతుల మీదుగా అందచేశారు. విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపక బృందానికి ఈ సందర్భంగా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా విద్యాసంస్థల కరస్పాండెంట్ మాజీ జడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు బహుమతులు గెలుచుకున్న చిన్నారులను అభినందించారు. మన దేశ సాంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని,ఈ సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. చిన్నారులకు అధ్యాపక బృందానికి ఆయన సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా విద్యాసంస్థల కరస్పాండెంట్ లక్కినేని రఘు,చైర్మన్ లక్కినేని ప్రసాద్,ప్రిన్సిపాల్ మేకల శ్రీనివాసరావు, అధ్యాపక బృందం,అధ్యాపకేతర బృందం,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.ం

# లక్ష్యాలను అధిగమించేందుకు సమిష్టిగా కృషి చెయ్యాలి

**డైరెక్టర్ ప్లానింగ్&ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు**

**మందమర్రి,జనవరి10(సూర్యరేఖ)** ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ కే. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఏరియాలోని కేకే ఓసి లో జరుగుతున్న రైల్వే సైడింగ్ పనులను శనివారం ఆయన ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేసినప్పుడే లక్ష్యాలను






చేరుకోవడానికి మార్గం సులువవుతుందని,సమిష్టి కృషితోనే లక్ష్యాలను అధిగమించవచ్చని అన్నారు. రైల్వే సైడింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జివిల్ ప్రసాద్, సివిల్ ఎస్ఈ శ్రీధర్,ఏరియా సర్వే అధికారి దేశాయి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఇంగ్లీష్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు..

**ఇంగ్లీష్ పై ఉన్న భయాన్ని తొలగించేందుకే ఈ పోటీలు..**

**శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనునాయక్**




**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ)**విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనునాయక్ అన్నారు. శివరాంపల్లి పాఠశాలలో జిల్లాస్థాయి ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్,భారతి ఎయిర్టెల్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో ఇంగ్లీష్ అంటే ఉండే భయాన్ని తొలగించేందుకు పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు 'ఎల్టా'పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి,మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఇంగ్లిష్ భాషా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లిష్‌లో బాగా మాట్లాడే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. వకృత్వ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు దివ్య,భవాని,స్రవంతి, రాత పోటీలలో అమీనా శేర్లింగంపల్లి మణికొండ, షాబాద్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య షబ్బీర్ లక్ష్మణ్ రజిని అనురాధ స్వప్న, వీరప్ప రవి శ్రీనివాస్ సుధాకర్ మహమూద్, రాములు దుర్గభవాని సుదర్శన్ గోపాల్ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసి ఉల్లాసానిస్తాయి..

**కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజరెడ్డి**



**కొల్చారం,జనవరి10(సూర్యరేఖ)**క్రీడలతో మానసిక పుల్లసానిస్తాయని, శారీరక దారుధ్యం పెంపొందుతుందని పైతర సర్పంచ్,కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ -3శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పైతర సర్పంచ్ యబన్న గారి రవితేజ రెడ్డి,ఉపసర్పంచ్ సుధాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవితేజరెడ్డి మాట్లాడుతూ... యువకులంతా ఉత్సాహంతో క్రీడా పోటిలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. విజేతలకు ఈనెల 14వ తేదీన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ పోచయ్య,యాదయ్య భూమేష్, రాజాగౌడ్, పెంటయ్య శంకరయ్య,మాజీ ఎంపిటిసిలు చంద్ర శేఖర్ రెడ్డి ఆరట్ల ఎల్లయ్య,మాజీ సర్పంచులు మురళి గౌడ్,ఎల్లేశం మాజీ వార్డ్ మెంబర్స్ 4టీమ్ల స్పాన్సర్స్ సోమన్నగారి సమరసింహారెడ్డి మాజీ సర్పంచ్ లు భాను ప్రకాశ్ రెడ్డి, వెన్మకన్నే ఎల్లేశం,పుట్టి శివకుమార్,కుసంగి ప్రభాకర్ ఆర్గనైజర్లు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివేకానంద విద్యాపీట్ స్కూల్లో ఘనంగా సంక్రాతి పండుగ వేడుకలు



**ఉప్పల్,జనవరి10(సూర్యరేఖ)** ఉప్పల్ న్యూభరత్ నగర్ లోని వివేకానంద విద్యాపీట్ స్కూల్లో శనివారం సంక్రాతి పండుగను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రంగు రంగుల



ముగ్గుల పోటీలు, గాలిపటాల తయారీ పోటీలు,హరిదాసు కీర్తనలు, చిట్టీ చిట్టి చేతులు చేసిన గోబ్బేమ్మలను పలువురిని అక్కట్టుకున్నాయి. పాఠశాల కరెస్పాండంట్ మాట్లాడుతూ మన పండుగల సంస్కృతి సంప్రదయాల విశిష్టతలను చిన్నారి విద్యారలకు తెలియజేయడం జరిగింది. ఈ సంక్రాంతి వేడుకలలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ప్రతాపని ప్రభాకర్ రావు నియామకం






**గండిపేట,జనవరి10(సూర్యరేఖ)** ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం తన వంతుగా పని చేస్తానని గండిపేట మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రతాపని ప్రభాకర్ రావు అన్నారు.శనివారం మణికొండలో జరిగిన గండిపేట మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ప్రతాపని ప్రభాకర్ రావు,కార్యదర్శిగా గంగిశెట్టి నవీన్ కుమార్,కోశాధికారిగ వైయస్ బాబును ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి అర్థం లక్ష్మయ్య,సినీనటుడు రాష్ట్ర మహాసభ ఈసీ మెంబర్ శ్రీనివాస్ పి,జిల్లా అధ్యక్షులు గంది సురేష్ గుప్త,కార్యదర్శి బిల్లకంటి కిరణ్ గుప్తా,కోశాధికారి పి. బద్రీనాథ్ హాజరై నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. ఆర్యవైశ్య మహాసభ విశిష్టత గురించి వివరించారు.రంగారెడ్డి జిల్లాలోని గండిపేట మండలానికి అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహాసభకు సభ్యత్వం చేయించడానికి చాలా అవకాశాలు ఉన్నాయని అన్నారు.గండిపేట మండల కమిటీకి బాధ్యతలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు.ప్రమాణస్వీకారం చేసిన గండిపేట మండల ఆర్యవైశ్య మహాసభ నూతనం అధ్యక్షులు ప్రభాకర్ రావు మాట్లాడుతూ...గండిపేట మండలంలోని అన్ని సంఘాలను కలుపుకొని అందర్నీ కలుపుకొని సంఘానికి సేవ చేస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏవీఓపీఏ అధ్యక్షులు బొడ్డు శ్రీధర్,వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఓలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి

**సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి..**
**ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం..**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**మంచిర్యాల,జనవరి10(సూర్యరేఖ)**రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు సెలవులు వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,చోరీలు ఇతర నేరాలు జరగకుండా స్వీయరక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఒక ప్రకటనలో సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు,గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు. అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు,ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు.ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షించే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం,అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు.రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు.ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని,ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.ద

# రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్ లో చేర్చాల్సిందే

**రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**




**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ)** : గ్రేటర్ హైదరాబాద్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా శంషాబాద్,రాజేంద్రనగర్ జోన్లను హైదరాబాద్ పరిధిలో కాకుండా సైబరాబాద్ లో విలీనం చేయాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతం రాజేంద్రనగర్ పరిధిలోని సగం ప్రాంతాలు ఇప్పటికే సైబరాబాద్ కమిషనరేట్‌లో ఉన్నాయని,మిగిలిన ప్రాంతాలు శంషాబాద్ ప్రాంతం హైదరాబాద్ కమిషనరేట్‌లో ఉండటం వల్ల ప్రజలకు అనేక పరిపాలనా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. పోలీసింగ్, ట్రాఫిక్ నియంత్రణ,అనుమతులు భద్రత వంటి అంశాల్లో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. శంషాబాద్ రాజేంద్రనగర్ పూర్తిగా సైబరాబాద్ పరిధిలోకి వస్తే ఈ ప్రాంతాలకు మెరుగైన భద్రత వేగవంతమైన సేవలు,అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సరైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం ద్వారా ప్రజల సమస్యలపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని అవసరమైతే ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గోల్కొండగోశామహల్ ప్రభారి వై.శ్రీధర్,చేవెళ్ల బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి,బుర్ర మహాలింగం గౌడ్,కోరని సదానంద్,మొంద్రా కోమరయ్య,జోగు రవి,నందకిషోర్,బతుకు శ్రీనివాస్ యాదవ్,భాస్కర్ రెడ్డి,సోల్కర్ రెడ్డి,సీవీ రమణ గుప్తా,జయానంద్ రెడ్డి,రాజీరెడ్డి,సందీప్ ముదిరాజ్,అడికే జనార్ధన్ సాబదా విజయకుమార్,నిఖిల్,మహేష్ యాదవ్ పాండుయాదవ్,బొమ్మరాజు నర్సింహ,సురేష్ ముదిరాజ్,బాబూరావు యాదవ్ వంశీయాదవ్ జే.రామారావు,చంద్రశేఖర్,రాజశేఖర్ రెడ్డి,శివ రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మిత్రకృష్ణ సంక్రాంతి శుభాకాంక్షలు..

**సంస్కృతీ,సాంప్రదాయలతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలి..**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి10 (సూర్యరేఖ)** సంస్కృతీ సాంప్రదాయలతో ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి సంబరాలు ఆనందొత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ)తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ. తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాలతో సంప్రదాయాలతో ఘనంగా జరుగుతాయి ముఖ్యంగా భోగి మంటలు ముగ్గులు గంగిరెద్దుల విన్యాసాలు హరిదాసుల కీర్తనలు కోలాటాలు గాలిపటాలు ఎగరవేయడం కొత్త బియ్యం బెల్లంతో చేసే వంటకాలు కుటుంబసభ్యులంతా కలిసి పండగ చేసుకోవడం వంటివి ఈ సంబరాల్లో ముఖ్యమైనవని,ఇది చెడుపై మంచికి విజయానికి,కొత్త ఆరంభాలకు సంకేతం అని మిత్ర కృష్ణ తెలిపారు.

## అయ్యప్ప దర్శనానికి తరలిన స్వాములు..



**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ)**అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బొక్క అనంతరెడ్డి అన్నారు. రాజేంద్ర నగర్ సర్కిల్ ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 41వ రోజు మండల దీక్షను ఆయన పూర్తిచేసుకున్నారు. అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకుని శబరిలకు బయల్దేరారు. నాయిని వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో మాలధారణ చేసి నియమ నిబంధనలు పాటిస్తూ మండల దీక్షను పూర్తిచేసుకున్న రవిచారి,కిరణ్ చారి, గణేష్ స్వామి, నవీన్,విజయ్,భరత్,శివ,మోహన్, సురేష్, స్వాములు అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకుని శరణుగోష పలుకుతూ శబరిమలకు ప్రయాణమయ్యారు. ఉప్పర్ పల్లి అయ్యప్పస్వామి దేవాలయ అర్చకులు తీర్థం పంతులు కరకమలములచే ఇరుముడులు కట్టించుకున్న అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో సాయి యాదవ్, గ్రామస్థులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పునరుద్ధరించాలి..

**మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి**



**మందమర్రి,జనవరి10(సూర్యరేఖ)** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎంజీఎన్‌రేగా)ను పునరుద్ధరించి,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ)(వీబీజీ రామ్ జీ)చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు.మందమర్రి పట్టణంలోని బి1 ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. వ్యవసాయ కార్మికులకు,పేద రైతులకు ఆత్మస్థైర్యాన్ని,ఉపాధిని కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం పేరు మార్చడం దారుణమని అన్నారు.బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఉపాధి హక్కును హరిస్తూ, గ్రామ పంచాయతీల అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.కొత్త చట్టం వల్ల పని హక్కు,వేతన భద్రత దెబ్బతింటోందని గ్రామీణ ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు.ఈ విధాన మార్పులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తిరస్కరిస్తుందని తెలిపారు.గ్రామీణ ప్రజలకు ఉపాధి హక్కు,గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలని,ఎంజీఎన్‌రేగా చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పేరును మారిస్తే సహించేది లేదని,మహాత్మాగాంధీ పేరును మార్చి, ఉపాధిహామీ చట్టాన్ని నీరుగారుస్తూ వ్యవసాయ కార్మికులకు నష్టం కలిగించే 2025 ఉపాధిహామీ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నోముల ఉపేందర్ గౌడ్,సోత్కు సుదర్శన్,పుల్లూరి లక్ష్మణ్,బత్తుల రమేష్, మంద తిరుమల్ రెడ్డి,గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, ఇసాక్,సుకూర్,సోత్కు ఉదయ్,రాయబారపు కిరణ్, జవీద్ ఖాన్,సట్ల సంతోష్,ఆకరపు రమేష్, మూడారపు శేఖర్,మాయ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి





**స్వామి వివేకానంద జయంతి సందర్భంగా టోర్నమెంట్ ప్రారంభం..**
**రాజేంద్రనగర్ లో క్రికెట్ పోటీలు ప్రారంభం..**
**గోల్కొండ జిల్లా బిజెపి ఇన్చార్జ్ వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ)**స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని గోల్కొండ జిల్లా బిజెపి ఇన్చార్జ్ వై. శ్రీధర్ అన్నారు.స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో క్రీడాపోటీలను భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ టోర్నమెంట్లకు పదిహేను టీంలు రావడం జరిగిందన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం క్రీడాకారులకు టాస్ వేసి క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు వై.శ్రీధర్ పిలుపునిచ్చారు. క్రీడా పోటీల వల్ల పోటీతత్వం పెరుగుతుందన్నారు. హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద చాటి చెప్పారని ఆయన అన్నారు.తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు.దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని చెప్పారు.స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలో సమానంగా స్వీకరించాలని క్రీడాకారుల కు సూచించారు.క్రికెట్ పోటీల్లో రాజేంద్రనగర్ సర్కిల్లో నుంచి 15 టీంలు పాల్గొంటున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా స్వామి వివేకానందున్ని స్మరించుకునే గొప్ప అవకాశం దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇన్చార్జ్ బొక్క బాల్ రెడ్డి,డివిజన్ మాజీ అధ్యక్షులు జి.బాబు రావు,దయాకర్ రావు, రమణ,ప్రసాద్,సంతోష్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బేటాలియన్ లో ముగిసిన క్రీడా పోటీలు







**బహుమతుల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క,**
**ఎమ్మెల్యే రాగమయి దయానంద్..**

**ఖమ్మం,జనవరి10(సూర్యరేఖ)**దసత్తుపల్లి మండలం గంగారం 15వ బెటాలియన్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు ముగిశాయి.ఈ ముగింపు క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క,సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బేటాలియన్ ఉన్నత అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాహిళా యూత్ నాయకులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కోసం ఆపరేషన్ స్మైల్

## బడీడు పిల్లలు బయట కనిపిస్తే ఆపరేషన్ స్మైల్ టీంకు సమాచారం ఇవ్వాలి..

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు..స్మైల్ టీం ఇంచార్జ్ ఎస్సై ఎన్.శ్రీనివాస్



**మందమర్రి,జనవరి10(సూర్యరేఖ)** పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో బడీడు పిల్లలు,బాల కార్మికులు,తప్పిపోయిన పిల్లలు,భిక్షాటన చేసే పిల్లలు బయట కనిపిస్తే వెంటనే ఆపరేషన్ స్మైల్ టీంకు సమాచారం అందించాలని మందమర్రి సబ్ డివిజన్ స్మైల్ టీం ఇన్చార్జ్,సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ కోరారు.నిరాశ్రయులైన చిన్నారులు బాల కార్మికుల సంరక్షణ కోసం శని వారం స్మైల్ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణం లోని మార్కెట్ ప్రాంతంలో గల బస్టాండ్,వ్యాపార సంస్థలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బడీడు పిల్లలను దుకాణంలో పనికి పెట్టుకోవద్దని వ్యాపారస్థులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బాల కార్మికులుగా యాచకులుగా కాకుండా తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చేందుకు ఆపరేషన్ స్మైల్ పేరిట ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని,ఈనెల ఒకటి నుండి 31వరకు బాలకార్మికులు,6 నుండి14 ఏళ్ల మధ్య బడీడు పిల్లల గుర్తింపుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. దర్పన్ ద్వారా తప్పిపోయిన పిల్లలను కనుగొనడం ఆపరేషన్ స్మైల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.బాల కార్మికులు, అనాధ పిల్లలు అనుమా నస్పదంగా తిరుగుతున్న పిల్లలు కనిపిస్తే వెంటనే ఆపరేషన్ స్మైల్ టీంకు లేదా టోల్ ఫ్రీ నెంబర్1098కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.స్పెషల్ డ్రైవ్ లో గుర్తించిన బాల కార్మికులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు తాజుద్దీన్,రవి,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య స్వప్న చైల్డ్ డిపార్ట్మెంట్ అధికారి సౌజన్య పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

**వనపర్తి :** సర్వ అధికారాలు రాష్ట్రపతి తర్వాత సర్పంచులకే.....ప్రతి యాదవ సర్పంచ్ సీఎం స్థాయికి ఎదగాలి. యాదవులు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం మాజీ చైర్మన్ పెండెం కురుమూర్తి యాదవ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాములు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవులు కోరారు, వనపర్తి జిల్లాలోని 14 మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీ యాదవుల సర్పంచులకు, ఉపసర్పంచులకు సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రం సమీపంలో గల శ్రీకృష్ణ దేవాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవి ఏర్పడిన యాదవులు పెద్ద సంఖ్యలో గెలవాలని వారు కోరారు, సర్పంచ్ పదవి అంటే గ్రామానికి ప్రథమ పౌరుడు అని రాష్ట్రపతికి ఉన్న అధికారాలు సర్పంచ్కు ఉంటాయని వారన్నారు, ప్రభుత్వాలు ఏవి ఉన్న సర్పంచ్లు మాత్రం అధిక సంఖ్యలో గెలవాలని యాదవ అభివృద్ధి పథకాల సాధన కోసం తమ వంతు కృషి చేసుకోవాలని వారు కోరారు, గతంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో యాదవ జాతి అభివృద్ధికి పాటుపడ్డారని అదే తరహాలో కాంగ్రెస్ పార్టీలో ఉండే ప్రజాప్రతినిధులు కూడా యాదవుల అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు కోరారు, యాదవులు జిల్లాలో దాదాపు 24 శాతం ఉన్నారని యాదవులు ఓటు వేసే యంత్రాలు కాదని ప్రజా ప్రతినిధిలుగా గెలిచే ఆయుధాలుగా ఉండాలని వారు కోరారు, జిల్లాలో ఉండే సర్పంచులు ఉపసర్పంచులు ఒకే చోటకు చేరుకొని పండగ వాతావరణం లో ఘన సన్మానం చేసుకోవడం హర్షించదగా విషయమని వారన్నారు, వనపర్తి కి చెందిన సామాజిక సేవ వేత్త వాగ్దేవి జూనియర్ కళాశాల, యజమాని ూం ఃఐ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదవులకు భోజన వసతి సర్పంచి ఉప సర్పంచ్ కు శాలువాలు, డైరీలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, ప్రజలు, శ్రీకృష్ణ కమిటీ సభ్యులు, జిల్లాలోని 14 మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు ఉపసర్పంచ్ లతోపాటు పెద్ద సంఖ్యల వార్డు మెంబర్లు పాల్గొన్నారు

## నేడు మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం..

**క్యాలెండర్ అవిష్కరణ 2026**

**శ్రీరాంపూర్,జనవరి10(సూర్యరేఖ)**మున్నూరు కాపు సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా,మున్సిపల్ కార్పొరేషన్,నస్పూర్ కోల్బెల్ట్ జిల్లా స్థాయి సర్వసభ్య ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నస్పూర్ కాలనీ ప్రెస్ క్లబ్లో ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిధి బాస్కరి రాజేశం,యూత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి సురేశ్,లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మున్నూరు కాపు సంఘం 2026 క్యాలెండర్ అవిష్కరణ అనంతరం ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశాని కి మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం,జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్,నస్పూర్ మాజీ వైస్ చైర్మెన్ తోట శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పల్లె భూమేష్లు ముఖ్యఅతిదులుగా హాజరవుతారని పేర్కొన్నారు.మున్నూరు కాపు సంఘం సమావేశానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్,జిల్లా కోల్బెల్ట్ నస్పూర్ పరిదిలోని సీసీసీ,శ్రీరాంపూర్ ఏరియా సభ్యులు,మున్నూరు కాపులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు కోరారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు..

**తెలుగువారి పండుగలలో విశిష్టమైనది మకర సంక్రాంతి పండుగ..**
**ప్రిన్సిపాల్ ఎం.రమేష్**



**మందమర్రి,జనవరి10(సూర్యరేఖ)** మకర సంక్రాంతి తెలుగువారి పండుగల్లో అత్యంత విశిష్టమైనదని,కుటుంబాలను ఏకం చేస్తూ,పాత వస్తువులను బోగి మంటల్లో దహనం చేసి నూతన ప్రారంభానికి సంకేతం మకర సంక్రాంతి పండుగ అని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ అన్నారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక మందమర్రి పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతను తెలియజేసేలా కొత్తబియ్యంతో పరమాన్నం వండి, బొమ్మలకొలువు ఏర్పాటు చేసి,భోగి మంటలు వేసి, చిన్నారులకు భోగి పళ్ళుపోసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.చిన్నారుల హరిదాసుల వేషధారణ అందరిని ఆకర్షించింది.విద్యార్థిని విద్యార్థులు అందరూ గాలి పటాలను ఎగరవేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించేలా నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి..

**ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా తీసుకెళ్లాలి..**
**రాబోయే మున్సిపల్ ఎన్నికలపై కీలక సమావేశం..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,జనవరి10 (సూర్యరేఖ)** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కేఎల్ఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ చల్లా నరసింహారెడ్డి,మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ అనితారెడ్డి,మాజీ ఎంపీ మధుయాష్కి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు,ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధానం,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయడం పై విస్తృతంగా చర్చించారు. అలాగే పార్టీ సంస్థాగత బలోపేతం,కేడర్ సమన్వయం,స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేతలు సూచించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించేలా నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ,అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ సమావేశం మున్సిపల్ ఎన్నికల దిశగా పార్టీకి మరింత ఉత్సాహాన్ని,స్పష్టమైన కార్యాచరణను అందించిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

సూర్య


# కల్లూరులో డ్యాని ఐస్‌క్రీమ్ పార్లర్ ప్రారంభం

దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికులకు సౌకర్యం..

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కుటుంబ సమేతంగా ఆస్వాదించేలా ఆధునిక ఏర్పాట్లు..





**ఖమ్మం,జనవరి10(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీలో ఐస్‌క్రీమ్ పార్లర్ అందుబాటులోకి రావడం ఎంతో అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వికేఆర్ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఏర్పాటు చేసిన డ్యాని ఐస్‌క్రీమ్,పార్లర్ ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కుటుంబం పిల్లలతో కలిసి హాయిగా కూర్చుని ఐస్‌క్రీమ్ ఆస్వాదించే విధంగా చక్కని సౌకర్యాలు కల్పించడం ప్రశంసనీయమని తెలిపారు.కేవలం ఐస్‌క్రీమ్ మాత్రమే కాకుండా,ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా వివిధ రకాల ఆహార వంటకాలు కూడా అందుబాటులో ఉంచడం ఎంతో అభినందనీయమని ప్రోప్రైటర్ రాజాను మాజీ ఎమ్మెల్యే సండ్ర అభినందించారు.ఈ పార్లర్ కల్లూరు ప్రజలకు వినోదంతో పాటు రుచికరమైన అనుభూతిని అందించనుందని పేర్కొన్నారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్,లక్కినేని రఘు చెన్నూరు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు చంద్రుపట్ల సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి వెంకటేశ్వరరావు,పెడకంటి రామకృష్ణ,కొరకొప్పు ప్రసాద్,నెంబర్ వెంకటి,యంగల వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వేళ జాగ్రత్తలు పాటించాలి

**హైదరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు**

**సూచనలు జారీ చేసిన అత్తాపూర్ పోలీసులు..**

**అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు పలు సూచనలు**

**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ) :** సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ స్వస్థలాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఖాళీగా ఉండే నివాస గృహాల్లో దొంగతనాలు,ఇతర ఆస్తి సంబంధిత నేరాలు జరగకుండా నివారించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ ప్రజలకు భద్రతా సూచనలు జారీ చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు అత్తాపూర్ ఇన్ స్పెక్టర్ నాగేశ్వర్ రావు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇల్లు వదిలి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు,గ్రిల్లులు అన్నింటిని బలమైన మరియు నమ్మదగిన తాళాలతో సురక్షితంగా తాళం వేయాలని,నగదు,బంగారు ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు.ప్రధాన ద్వారం వద్ద తెరలను ఉపయోగించి తాళాలు బయటికి కనిపించకుండా,అన్యుల దృష్టికి రాకుండా చూడాలన్నారు.సాధ్యమైనచోట ఆటోమేటిక్ టైమర్లను ఉపయోగించి లైట్లను కొంత కొంత వ్యవధిలో వెలిగేలా చేసి,ఇల్లు ఖాళీగా లేదన్న భావన కలిగించాలని,సాధ్యమైతే పండుగ సెలవుల సమయంలో ఇల్లు ఖాళీగా ఉండకుండా భద్రత కోసం సమీప బంధువులు లేదా కుటుంబ మిత్రులను ఇంట్లో ఉండమని కోరాలని అన్నారు. విశ్వసనీయమైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, మీ గైర్హాజరీలో ఇంటిపై నిఘా ఉంచమని అభ్యర్థించాలని,అపార్ట్మెంట్లు,నివాస సముదాయాలు గేటెడ్ కమ్యూనిటీలలో నివసించే వారు అక్కడి భద్రతా సిబ్బంది,వాచ్మెన్ లేదా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లను తమ నివాసంపై కుణ్ణంగా నిఘా ఉంచేలా కోరాలన్నారు.ప్రయాణ ప్రణాళికలు లేదా ఇంట్లో లేనన్న వివరాలను సోషల్ మీడియా వేదికలపై పంచుకోకూడదని,భద్రతా సిబ్బంది,వాచ్మెన్ తమ ప్రాంతంలోకి ప్రవేశించే అనుమానాస్పద లేదా తెలియని వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా విచారించి గుర్తింపు ధృవీకరణ చేయాలన్నారు.హాస్టల్ వార్డెన్లు మరియు లాడ్జ్ యజమానులు అనుమతి లేని వ్యక్తులను తాత్కాలికంగానైనా ఉండనివ్వకూడదని ప్రతి నివాసితుడి గుర్తింపును ధృవీకరించి సరైన రికార్డులు నిర్వహించాలన్నారు.సీసీటీవీ కెమెరాలు అలారం వ్యవస్థలు మరియు ఇతర భద్రతా పరికరాలు ఏర్పాటు చేసి,అవి సరిగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలన్నారు. వాహనాలను సురక్షితమైన, భద్రమైన మరియు వెలుతురు ఉన్న ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలన్నారు.ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలి.తద్వారా



పోలీసులు తక్షణమే స్పందించగలుగుతారు. సంక్రాంతి పండుగ కాలంలో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నివాస ప్రాంతాల్లో పెట్రోలింగ్,రాత్రి గస్తీ,సీసీటీవీ పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు.ప్రజల అప్రమత్తత,పోలీసుల సమన్వయంతోనే ఆస్తి నేరాలను నియంత్రించవచ్చని,ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు కోరారు.

# మద్దెలబిడ్ లో వివేకానంద బోధనలు ఆదర్శం





**- దామరగిద్ద మండల మద్దెలబిడ్ గ్రామములో వివేకానంద జయంతి ఉత్సాహాలు**

**దామరగిద్ద,జనవరి10(సూర్య రేఖ)**ఈశ్వర నీయుక్త మహా వక్తి వేదాంత శిరోబుషణ, దేశభక్తి సార్వబామ అని,శ్రీ స్వామి వివేకానందుడి బోధనలు మన అందరికీ ఆదర్శనీయమని జీవన్ముక్తేశ్వర మఠం గ్రామ అధ్యక్షుడు బసప్ప గ్రామ సర్పంచ్ తిరుమలమ్మ,ఉప సర్పంచ్ గిరేమొల లక్ష్మి,మాజీ ఎంపీటీసీ భగవంతు మాజీ సర్పంచ్ బాలప్ప అన్నారు.శనివారం మండలంలోని మద్దెలబిడ్ గ్రామ శ్రీ రామకృష్ణ సేవ సమితి అధ్యరంలో శ్రీ స్వామి వివేకానంద 164 వ జయంతి (అధి ప్రకారం) ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..స్వామి వివేకానందుడు భారతదేశ ఔన్నత్యాన్ని హైందవ మత గొప్పతనని ప్రపంచానికి చాటి చేప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.నేటి యువతరం ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకోని ఉన్నంతగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఉదయం నగర సంకిర్టీన..సుప్రభాత సేవ మంగళహారతి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు,నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ తిరుమలమ్మ,ఉప సర్పంచ్ గిరేమొల్ల లక్ష్మి,మాజీ సర్పంచ్ పొట్ట బాలప్ప,గ్రామ అధ్యక్షులడు గొర్రె నింగప్ప,మహిపాల్ డాక్టర్ రఘు సేవ సమితి అధ్యక్షులు కార్యదర్శిలు వెంకట్ రెడ్డి అంజప్ప నరసింహ తిరుమలేష్ కుర్వ వెంకటప్ప సాయి రెడ్డి,స్వాములు శేఖర్ ఆనంద్ సుభాష్,శివకుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు డీసీపీ కుశాల్కర్ కు శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్,జనవరి10(సూర్యరేఖ)** మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ గా విధులు నిర్వహించిన కుశాల్కర్ కు అదనపు డీసీపీగా పదోన్నతి లభించింది.సిద్ధిపేట అదనపు డిసిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కుశాల్కర్ ను రాజేంద్రనగర్ డివిజన్ శివరాంపల్లికి చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గతంలో కుశాల్కర్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహించారు.కుశాల్కర్ ను కలిసిన వారిలో గుమ్మడి శ్రీధర్ రెడ్డి,పొడవు జయప్రకాష్,మాదూరి ప్రభాకర్ రెడ్డి,పన్నాల సూర్యప్రకాష్ రెడ్డి,లు ఉన్నారు.

## మంటిస్సోరి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు..



**మందమర్రి,జనవరి10(సూర్యరేఖ)** పట్టణంలోని మంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన రంగవల్లులు పలువురుని ఆకట్టుకున్నాయి. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా చిన్నారులు ధరించిన దుస్తులు, ప్రదర్శించిన రంగవల్లులు,భోగి మంటలు,హరిదాసు కీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి సంస్కృతిని కలిపే గొప్ప పండుగని గంగిరెద్దుల ఆటలు,హరిదాసుల కీర్తనలు, రంగవల్లులు,భోగి మంటలు బసవన్నల సందడి, పిండి వంటల ఘుమఘుమలు అన్ని కలగలిపి సంక్రాంతి పండుగ అని పండుగ విశిష్టతను తెలిపారు.పంటలు చేతికి వచ్చే సమయం కావడంతో రైతులు ఘనంగా పండుగ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పోలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలి..

**బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చెయ్యాలి..**

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన..**



**మంచిర్యాల,జనవరి10(సూర్యరేఖ)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ. దేశం,రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీల సామాజిక రక్షణ భద్రతకై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికిని కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల అట్రాసిటీ చట్టాన్ని తీసుకువస్తున్న తరుణంలో చంద్రబాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బీసీల అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి బీసీల పక్షాన నిలబడాలని ఈ సందర్భంగా కోరారు.బీసీలలో కుల వివక్షకు గురైన కులాలు అనేకం ఉన్నాయని, సామాజిక భద్రత లేని కులాలు దేశంలో రాష్ట్రంలో అనేకంగా ఉన్నాయని,వీటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీయాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ముందస్తుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,నాయకులు గజ్జల్లి వెంకటయ్య, షాకపూరి భీమ్ సేన్,వేముల అశోక్,అంకం సతీష్, మాదరబోయిన నరసయ్య,చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# 'రాజా సాబ్' టీం క్రేజీ నిర్ణయం.. నేటి నుంచి సినిమాలో 8 నిమిషాల అదనపు సీన్లు!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన భారీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. తొలి రోజు ఈ సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, వసూళ్ల విషయంలో మాత్రం ప్రభాస్ స్టామినా స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా నైట్ షోల నుంచి పుంజుకున్న ఈ చిత్రం, శనివారం నాటి అడ్వాన్స్ బుకింగ్స్‌లోనూ అదరగొడుతోంది. ఫాంటసీ, హారర్ కామెడీ మరియు సైకలాజికల్ థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ మూవీకి ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. కేవలం అభిమానుల అంచనాల వల్లే కొంత నెగిటివిటీ వినిపించినా, సాధారణ ప్రేక్షకులు మాత్రం మారుతి మార్క్ వినోదాన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారని ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వింటేజ్ ప్రభాస్‌ను గుర్తు చేస్తూ ఆయన పండించిన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ నేపథ్యంలో ప్రేక్షకులకు మరో సర్ప్రైజ్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. థియేటర్లలో నేటి నుంచి ప్రభాస్ 'ఓల్డ్ గెటప్'కు సంబంధించిన 8 నిమిషాల నిడివి గల అదనపు సన్నివేశాలను జోడిస్తున్నట్లు దర్శకుడు మారుతి ప్రకటించారు. టీజర్లలో చూసిన ఓల్డ్ లుక్ సినిమాలో లేకపోవడంతో కొంత అసంతృప్తిగా ఉన్న అభిమానుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పండుగ వాతావరణం, తోడుగా ఈ కొత్త సీన్స్ యాడ్ కావడంతో ఈ వీకెండ్‌లో 'రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్‌లు హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో సంజయ్ దత్ కీలక పాత్రలో నటించాడు.

## వెంకటేష్-త్రివిక్రమ్ మ్యాజిక్ మళ్లీ మొదలైంది.. జెట్ స్పీడ్‌తో షూటింగ్ పూర్తి

టాలీవుడ్‌లో ప్రస్తుతం అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న కాంబోలలో విక్టరీ వెంకటేష్‌దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ జోడీ ఒకటి అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చాలా ఏళ్లుగా ఈ ఇద్దరూ కలిసి సినిమా చేస్తారని వార్తలు వినిపించినప్పటికీ, ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదు. అయితే ఇప్పుడు ఆ నిరీక్షణకు ముగింపు పలుకుతూ వెంకటేష్, త్రివిక్రమ్ కలిసి 'ఆదర్శ కుటుంబం ాఖ47' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కాంబోపై ప్రేక్షకుల్లో ఇంతటి అంచనాలు ఏర్పడటానికి ప్రధాన కారణం వీరి గత అనుబంధమే. వెంకటేష్ హీరోగా తెరకెక్కిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి సినిమాలకు త్రివిక్రమ్ కథ, మాటలు అందించి అవి ఎవర్‌గ్రీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్లుగా నిలిచాయి. విడుదలైన ఇన్నేళ్ల తర్వాత కూడా టీవీలో వస్తే తప్పక చూసే సినిమాలుగా అవి ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయాయి. ఆ కామెడీ టైమింగ్, భావోద్వేగాలు, కుటుంబ విలువలు కలిసి వచ్చిన మ్యాజిక్ మళ్లీ తెరపై చూడాలని ఫ్యాన్స్ ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఇప్పుడు అదే కోరికను నెరవేర్చేలా 'ఆదర్శ కుటుంబం' ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాను దర్శకుడు త్రివిక్రమ్ అత్యంత వేగంగా పూర్తి చేయాలని గట్టి ప్లాన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా త్రివిక్రమ్ సినిమాలు షూటింగ్ పూర్తవ్వడానికి ఎక్కువ సమయం పడుతాయనే అభిప్రాయం ఉన్నా, ఈ సినిమాతో ఆ ఇమేజ్‌ను మార్చాలనే ఉద్దేశంతో ఆయన ముందుకెళ్తున్నారట. మే నెల కల్లా షూటింగ్ మొత్తం పూర్తి చేసి, సమ్మర్‌లోనే సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో షెడ్యూళ్లను కట్టుదిట్టంగా ప్లాన్ చేస్తున్నారని టాక్.





## మహేశ్ ఫ్యామిలీలో మరో హీరో

సూపర్‌స్టార్ మహేశ్ బాబు కుటుంబం నుంచి మరో హీరో వస్తున్నాడు. కొన్నిరోజుల క్రితమే ఈ ప్రాజెక్టుకి సంబంధించిన అధికారిక ప్రకటన రాగా ఇప్పుడు మహేశ్ చేతుల మీదుగానే ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అలానే చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పుకొచ్చారు. మహేశ్ కుటుంబం నుంచి త్వరలో చాలామంది వారసులు.. ఇండస్ట్రీలోకి రాబోతున్నారు. వాళ్లలో తొలుత జయకృష్ణ లాంచ్ కాబోతున్నాడు. ఇతడు మహేశ్ అన్న రమేశ్ బాబు కొడుకు. 'ఆర్ఎక్స్ 100' ఫేమ్ అజయ్ భూపతి తీస్తున్న 'శ్రీనివాస మంగాపురం' మూవీతో జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నాడు. రషా తడానీ హీరోయిన్. కొన్నాళ్ల క్రితమే షూటింగ్ మొదలు కాగా తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. బులెట్‌పై గన్ పట్టుకుని ఉన్న లుక్ బాగుంది. ఇందులోనే మోహన్ బాబు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారనే రూమర్ కొన్నిరోజుల క్రితం వచ్చింది గానీ గ్లింప్స్, టీజర్, ట్రైలర్ లాంటివి వస్తే ఆయన ఉన్నారా లేదా అనేది క్లారిటీ రానుంది. ఈ ఏడాదిలో మూవీ థియేటర్లలోకి రానుంది. ఎప్పుడు ఏంటనేది త్వరలో చెబుతారు.



# చిరంజీవి మూవీ.. ఒక్కో టికెట్ రూ.600

ప్రభాస్ 'రాజాసాబ్' చిత్రానికి తెలంగాణలో టికెట్ ధరలు పెంచినందుకే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు'కి పెంపు ఉంటుందా లేదా అని అందరూ మాట్లాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి జీవో వచ్చింది. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. 11వ తేదీన వేసే ప్రీమియర్ల ఒక్కో టికెట్ రూ.600గా నిర్ణయించారు. అలానే 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు ఒక్కో టికెట్‌పై సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 'రాజాసాబ్'లానే దీనిపై కూడా ఎవరైనా న్యాయవాది పిటిషన్ వేసే అవకాశముంది. కాకపోతే ఈ రెండు రోజుల కోర్టు సెలవులు కాబట్టి సోమవారం నాడు ఇలాంటిది ఏమైనా ఉండే అవకాశముంది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాలో చిరంజీవి, నయనతార జంటగా నటించారు. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. భీమ్స్ సంగీతమందించగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కించారు. ఏపీలో జారీ చేసిన జీవో విషయానికొస్తే ముందు రోజు వేసే స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరని జీఎస్టీతో కలిపి రూ.500గా నిర్ణయించారు. జనవరి 11న రాత్రి 8గంటల నుంచి 10లోపు ఈ షోలు ఉంటాయి. ఆపై తొలి పదిరోజులపాటు టికెట్ ధరలను పెంచుకోవచ్చని ప్రభుత్వం అనుమతి వచ్చింది. సింగిల్ స్క్రీన్‌లలో టికెట్ ధరపై రూ.100, మల్టీప్లెక్స్‌లలో రూ.125 జీఎస్టీతో కలిపి పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. విడుదల మొదటిరోజు రాష్ట్రవ్యాప్తంగా 5 షోలు ప్రదర్శించవచ్చని జీఓలో పేర్కొంది.

# మలయాళ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు సిగ్గుపడిన శ్రీలీల..

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం నేడు (జనవరి 10) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ (సోదరి) లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,